ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 02, మార్చి 2024 16 పేజీలు



# ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

నిమిషం నిబంధన తొలగింపు

5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులకు అనుమతి

ఖమ్మం ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యేందుకు వచ్చే విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు

2వ పేజీలో...



ప్రతి పేద వాడు చదువుకునేలా చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా..

జీరో బిల్ తీసి లబ్దిదారులకు ఇచ్చిన భట్టి విక్రమార్క

గృహజ్యోతి పథకం ప్రారంభించిన డిప్యూటీ సీఎం

2 లో..

# త్వరలో మహిళలకు వడ్డీలేని.. రుణాలు



డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

ముదిగొండ, మార్చి 1, ప్రభాతవార్త ః

త్వరలోనే మహిళలకు వడ్డీలేని రుణాలు అందజేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పేదల పిల్లలు ప్రతి ఒక్కరూ చదువుకునేలా చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. శుక్రవారం ముదిగొండ మండలంలో సీతారాంపురం, గోకినపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ముందుగా గృహజ్యోతి లబ్ధిదారులకు స్వయంగా జీరో బిల్ తీసి ఇచ్చి పథకాన్ని ప్రారంభించారు. ప్రతి విద్యార్థి ఇకనుండి కోచింగ్ తీసుకోవడం కోసం లక్షల్లో అప్పు చేయా ల్సిన అ వ స ర ం ఉండదని వారి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే 15 రోజుల్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అంబేద్కర్ నాలెడ్జి సెంటర్ ద్వారా ఆన్‌లైన్ లో ఉచిత శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీల నియోజకవర్గాల్లో నిపుణులైన లెక్చరర్లతో పోటీ పరీక్షలకు ఉచితంగా



దళారుల తీరుపై మిర్చి రైతుల..

# ఆందోళన

క్వింటాకు రూ.3వేలు పతనమైన ధర

మార్కెట్ అధికారుల తీరుపై మంత్రి తుమ్మల ఆగ్రహం

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: ఖమ్మం మిర్చి మార్కెట్‌లో దళారుల మాయాజాలం కొనసాగుతోంది. మూడు రోజుల్లో మిర్చి ధర క్వింటాకు 3వేలు పతనం కావడంతో మిర్చిరైతులు శుక్రవారం ధర్నాకు దిగారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిధిలో మిర్చి కొనుగోలు చేసే వ్యాపారులు కుమ్మకై సిండికేట్ అయ్యారు. మిర్చిధరను తగ్గిస్తున్నారని రైతులు ఆరోపిస్తూ పెద్దఎత్తున ఆందోళనకు దిగారు.గతంలో కూడా ఖమ్మం మార్కెట్‌లో దళారుల తీరుపై రైతులు నిరసన తెలిపి అయినప్పటికి మారకపోతే చివరకు తిరగబడి దాడులు చేసిన విషయం తెలిసిందే. ఒక సందర్భంలో మార్కెట్‌కు నిప్పు పెట్టడం, రైతులపై కేసులు వంటి రాష్ట్ర స్థాయి సంచలన ఘటనలకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కేంద్ర బిందువుగా మారింది. కాగా ఇప్పుడు కూడా ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో దళారుల తీరు మారలేదని రైతులు ఆందోళనకు దిగారు.



2వ పేజీలో...

పల్లెల్లో కనిపించని..

# ప్రత్యేకాధికారులు

చింతకాని, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనలో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందనే ప్రభుత్వ సంకల్పాన్ని మండలంలో ప్రత్యేకాధికారులు నీరుగార్చి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు తెచ్చే పరిస్థితి నెలకొంది. గ్రామ పంచాయతీ పాలకవర్గం గడువు జనవరితో ముగియడంతో పల్లెల్లో ప్రత్యేకాధికారులను ప్రభుత్వం కేటాయించింది. తొలుత నాన్ గెజిటెడ్, గెజిటెడ్ అధికారులు

నెలలు గడుస్తున్నా కన్నెత్తి చూడని వైనం

పెనుభారంగా కార్యదర్శుల పరిస్థితి

పాలన, అభివృద్ధికి సహకరించడం లేదంటూ ప్రజాప్రతినిధుల ఆరోపణలు

పట్టించుకోని జిల్లా అధికారులు





2 లో..

కట్టుదిట్టంగా..

# పబ్లిక్ పరీక్షల నిర్వహణ

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి
- పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు అనుమతించవద్దు





3 లో..





# త్వరలోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు

(మొదటి పేజీ తరువాయి..)

శిక్షణ ప్రారంభిస్తామన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేస్తాం అని ఎన్నికలవేళ చెప్పామని, ప్రస్తుతం చేసి చూపిస్తున్నాం అన్నారు. గత పది సంవత్సరాలుగా గ్రూప్ 1 ఉద్యోగాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 25 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూ ఆదేశాలు జారీ చేశాం అన్నారు. లీకులు లేకుండా పారదర్శకంగా ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. పేద తల్లులు కూలీనాలి చేసి హైదరాబాదులో పిల్లల కోచింగ్‌లకు, హాస్టల్లో ఉండేందుకు డబ్బులు పంపితే గత ప్రభుత్వంలో నోటిఫికేషన్ లేక తీవ్ర నిరాశకు గురయ్యారన్నారు. తమ బిడ్డలను కూలి చేసి కోచింగ్ లకు పంపాం, పేపర్ లీకేజీలతో అల్లాడిపోతున్నాం, మా బిడ్డలకు ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయని ఆదిలాబాద్ జిల్లాలో పీపుల్స్ మార్చ్ పేరిట చేసు పాదయాత్ర చేస్తున్నప్పుడు పేద తల్లులు చేతులు పట్టుకుని ఏడ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. మొదటిసారిగా తాను బడ్జెట్ ప్రవేశపెడుతున్నప్పుడు తన పాదయాత్రలో ఎదురైన సంఘటనలు అన్నిటిని గుర్తుకు చేసుకున్నానని తెలిపారు. డిసెంబర్ 7ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, నాటి నుంచి డ్వాక్రా సంఘాలకు వడీ లేని రుణాలు ఇవ్వాలని నిరయించాం. డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని నిర్ణయించాం. డ్వాక్రా సంఘాల మహిళలు తీసుకున్న రుణాల వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుంది. కొద్ది రోజుల్లో బారీ సభ పెట్టి వడ్డీ మాఫీ కి సంబంధించిన చెక్కులను పంపిణీ చేస్తామన్నారు. వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు గ్రామాల్లో చదువులు, ఆరోగ్యం, వ్యాపారం వంటి వాలటిపై ఖర్చు చేయడం మూలంగా మార్కెట్లో పెద్ద ఎత్తున మనీ సర్క్యులేషన్ జరిగి ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడుతుందన్నారు. డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదిగి గ్రామాల్లో కొన్ని చోట్ల వడ్డీలకు ఇచ్చే స్థాయికి చేరిన సంఘటనలు మనం చూస్తామన్నారు. మహిళలను మహాలక్ష్మిలుగా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆరు హామీల్లో మొదట మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 18 కోట్లకు పైగా జీరో టికెట్లు ఆర్టీసీలో జారీ అయ్యా అన్నారు. గ్యాస్ సిలిండర్ కొనుగోలుపై రూ. 500 సబ్సిడీని ఇటీవల రాష్ట్ర సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రితో కలిసి ఈ పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ నెల నుంచి 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించే వారు కరెంటు బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలు నిర్వహించే మహిళలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలకు ప్రతి నెల బకాయిలు లేకుండా వేతనాలు చెల్లిస్తున్నామని తెలిపారు. చెప్పిందే చేస్తాం, చేయగలిగిందే చెప్తాం మాయ మాటలు, భ్రమలు కలిగించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. రాష్ట్రంలో అద్భుతమైన రెసిడెన్షియల్ పాఠశాలలు చూస్తారని తెలిపారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఒకే చోట ఉండేలా భవానాలు నిర్మిస్తామన్నారు. గతంలో రెసిడెన్షియల్ పాఠశాలలు కళ్యాణ మండపాలు, ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులను ఒకరిపై మరోకరిని కుక్కి నడిపించారని గుర్తు చేశారు. అందుకే తాజా బడ్జెట్లో ఎస్సీ, బీసీ. ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణానికి వేల కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ తరహాలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇందులో పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతుందన్నారు. వీటి నిర్మాణాలకు ఏ ఏ నియోజకవర్గాల్లో స్థలాలు అందుబాటులో ఉన్నాయో చూడాలని ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పులు చూపించి ఖజానా ఖాళీ చేసి వెళ్లిపోయిందన్నారు. తాము ప్రతి పైసా పోగు చేసుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. చివరగా ముదిగొండ మండల కేంద్రంలో 200 యూనిట్ల విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లును స్వయంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీసి అందజేశారు. స్వయంగా డిప్యూటీ సీఎం జీరో బిల్లు అందించడంతో లబ్ధిదారులైన కృష్ణయ్య, సునీల్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఎండి వరుణ్ రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ వివిధ హోదాల్లో ఉన్న జిల్లా అధికారులు మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# దళారుల తీరుపై మిర్చి రైతుల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి..)

### మార్కెట్ అధికారులపై మంత్రి తుమ్మల ఆగ్రహం:-



ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం రైతులు ధర్నాచేయడం మిర్చి ధరలు, దళారుల సిండికేట్ వల్ల పతనం అవుతున్నాయని ఆరోపించడం వంటి సంఘటనలపై రాష్ట్ర వ్యవసాయ గిడ్డంగుల సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మార్కెట్ అధికారులపై ఆగ్రహాన్ని తన ఆసహానాన్ని వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ధరల విషయంలో అన్యాయం జరగడానికి వీల్లులేదని ఆయన పేర్కొన్నారు. తాను మార్కెట్‌ను సందర్శించి అధికారులకు వ్యాపారులకు సూచనలు చేసినప్పటికి మళ్లి రైతుల నుండి నిరసన ఎందుకు వ్యక్తమవుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ డైరెక్టర్‌తో సహా అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. దీనిపై మార్కెటింగ్ డైరెక్టర్ మంత్రి వివరణ ఇస్తూ శుక్రవారం మార్కెట్‌కు 50వేల బస్తాల మిర్చి వచ్చిందని అందులో 4నుంచి 5శాతం రైతులు తెచ్చిన పంటకి తేమ నాణ్యత ప్రమాణాలు తక్కువగా ఉండటంతో ధర తక్కువగా వచ్చిందని మంత్రికి వివరించారు. దాని వల్ల కొంత మంది రైతులు ఆందోళన చెంది ధర్నా నిర్వహించారని ఆమె మంత్రికి వివరించారు. ధర్నా జరిగిన సందర్భంలో పోలీస్ అధికారులు సిబ్బ ంది రైతులతో చర్చించి ధర విషయంలో వారికి వివరించి మార్కెట్ కార్యకలాపాలు యధావిధిగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర రాకుండా ఏమైనా ప్రయత్నాలు జరిగితే ఊరుకొనే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. రైతులు ఆందోళన చేయాల్సిన పరిస్థితి రాకుడదని ఇటువంటి ఘటనలు పునరావృత్తం అయితే చర్యలు తప్పవని ఆయన అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ఎవరి వ్యవహారించిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

# పల్లెల్లో కనిపించని ప్రత్యేకాధికారులు

(మొదటి పేజీ తరువాయి..)

కలిపి ప్రకటించినప్పటికి నాన్ గెజిటెడ్ అధికారుల వలన పరిపూర్ణ పాలనకు ఇబ్బందులు తలెత్తుతాయనే ఉద్దేశంతో మొత్తం గెజిటెడ్ అధికారుల వలన పల్లెల్లో పాలన సరైన పద్ధతిలో కొనసాగిస్తారన్న ప్రభుత్వ సంకల్పానికి మండల గెజిట్ అధికారులు తూట్లు పొడిచే పరిస్థితి దాపురించిందనడంలో సందేహం లేదు. ప్రత్యేక గెజిట్ అధికారులను నియమించి నెల రోజులు అయినా గాని పల్లెల్లో అధికారులు కనిపించిన పాపాన పోలేదని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు ఎందుకు రావడం లేదని ఎవరైనా అడిగితే తమకు ఎన్నో పనులు ఉన్నాయని, ఆ పనులు పూర్తి చేశాకే కుదిరితే వస్తాం.. కుదరకుంటే రాలేమని చెపుతున్న సందర్భాలు కూడా లేకపోలేదు. పల్లెల్లో నిత్యం తాగునీరు, శానిటేషన్, వీధిలైట్లు, ఉపాధి హామీ పనులు, నర్సరీ పరిశీలన వంటి పనులు నిరంతరం పల్లెల్లో చేపట్లాల్సి ఉంది. వాటిని పర్యవేక్షించి చేయించాల్సిన బాధ్యత కూడా ప్రత్యేకాధికారులపై ఉంది. కాని ఏమి జరగడం లేదు. నెల రోజులు దాటినా గాని ఒకటి, రెండు రోజులు అది కూడా ఏడో తారీకున శానిటేషన్ ప్రారంభోత్సావానికి హాజరయ్యారు మినహా పల్లెల్లో వచ్చిన పరిస్థితులు లేవు. కనీసం ఆ ప్రత్యేకాధికారులకు కేటాయించిన గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. మండల పరిధిలోని రామకృష్ణాపురం, నేరడ, బొప్పారం, వందనం , కోమట్లగూడెం గ్రామాల్లో నీటి సౌకర్యం లేక వారం నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఒక వేళ వచ్చినా అర్ధరాత్రి, తెల్లవారు జామున మూడు గంటలకు నీరు వదులుతున్నారని, అపుడు



పట్టుకోలేకపోతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నమండవ, తిమ్మినేనిపాలెం గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారి ఈనెల 7న మినహా ఆ గ్రామాలకు వెళ్లిన దాఖలాల్లేవు. తిమ్మినేని పాలెం గ్రామానికి మండల పరిషత్ నిధుల నుంచి రూ. 5 లక్షలు సిసి రోడ్డు వేసేందుకు, మరో రూ.5 లక్షలు పైపులైను వేసేందుకు నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్ పత్రాలు పంచాయతీ అధికారికి ఇచ్చి సదరు పంచాయతీ అధికారి తీర్మానాలు రాసి పెట్టినా గాని స్పెషల్ ఆఫీసర్ ఏమాత్రం చలనం లేకుండా ప్రతి బజారుకు సంబంధించిన ప్రజల నుంచి సంతకాలు తీసుకున్నారా వారికి చెప్పిన తర్వాతనే ఆమోద ముద్ర వేస్తేనే తప్ప ఈ పనులు చేసేది లేదు, అయినా రేపుగాని, ఎల్లుండి గాని వీలుంటే వస్తాంలే అంటూ మండల ప్రజాప్రతినిధితో చెప్పడం విడ్డూరంగా ఉంది. ఆ అధికారుల పనితీరు అదేవిధంగా చిన్నమండవ గ్రామంలో కూడా సిసి రోడ్డుకు నిధులుమంజూరైనా దానికి సహకరించకపోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగలికొండ, కోమట్లగూడెం గ్రామాలకు చెందిన ప్రత్యేకాధికారికి బోలేడన్ని పనులు ఉన్నాయంటూ వారి శాఖకు సంబంధించిన కార్యాలయంలోనే కూర్చుకుని బుకాయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా మండలంలోని ప్రత్యేకాధికారులు ఉన్నా గాని లేనట్లే అనిపిస్తుంది. వారికి ఎందుకు నియమించారో అర్థం కాని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక అధికారుల పనితీరుపై కొరడా ఝుళిపించి సక్రమైన పరిపాన అందించే విధంగా ప్రజలకఉ వారధిగా ఉండే విధంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి..)

చేరుకోవాలని అదే విధంగా పరీక్ష సెంటర్లకు ప్రవేశించేందుకు నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ అని బోర్డు గతంలో ఆదేశాలు జారీచేసింది. కాగా గత మూడు రోజులుగా కొనసాగుతున్న పరీక్షల్లో పలువురు విద్యార్థులు నిమిషం కంటే ఎక్కువ సమయం ఆలస్యంగా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. అటువంటి విద్యార్థులను పరీక్ష హాల్‌లోకి అనుమతించలేదు. దీంతో ఓ విద్యార్థి ఆత్మహత్మకు పాల్పడిన ఘటన ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 5 నిమిషాలు ఆలస్యమైన కూడా విద్యార్థులను పరీక్ష సెంటర్లకు అనుమతించాలని ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. నష్టపోయిన విద్యార్థుల పరిస్దితి ప్రస్తుతం ప్రశ్నార్ధకంగా మారింది. పరీక్షలు సజావుగా కొనసాగేందుకు విధించిన నిబంధనలు ఒకొ క్కటిగా సడలింపులు చేస్తున్నారు. అయినా కూడా విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం 5 నిమిషాల నిబంధన విధించడం కొంత ఫలితాన్ని ఇచ్చే విధంగా ఉందని చెప'కోవచ్చు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతుండగా ఈ పరీక్షలకు 5నిమిషాలు ఆలస్యమైన కూడా అధికారులు పరీక్ష కేంద్రంలోకి ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు. రిస్క్ తీసుకోకుండా ఎటువంటి ఆవాంతరాలు ఎదురుకాకుండా టెన్షన్ లేని వాతావారణంలో పరీక్షలు వ్రాయాలంటే పరీక్ష సమయం కంటే ముందుగానే ఆయా సెంటర్లకు విద్యార్థులు చేరుకోవడం ఉత్తమం.

# ఇకపై రోజుకు 2.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలి

**- ఈ నెలాఖరు నాటికి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 700 లక్షల టన్నులను అధిగమించాలి**

**- అన్ని ఏరియాల జీఎంలతో సమీక్షించిన సీఎండీ బలరాం నాయక్**

*కొత్తగూడెం, మార్చి 1 - ప్రభాతవార్త:*

ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి నెల అయిన మార్చిలో రోజుకు కనీసం 2.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాలని, తద్వారా మాసాంతానికి 700 లక్షల టన్నుల వార్షిక లక్ష్యాన్ని అధిగమించాలని సంస్థ సీఎండీ బలరాం నాయక్ కోరారు. శుక్రవారం నాడు హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కరోనా కారణంగా గత మూడేళ్లుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న ఈ సమీక్ష సమావేశాలను కొత్త సీఎండీ ఆధ్వర్యంలో ఏరియా జీఎంలను హైదరాబాద్‌కు పిలిపించి ప్రత్యక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ప్రతీ ఏరియా జీఎంతో సునిశిత సమీక్షను నిర్వహించారు. ఆ ఏరియాలో లక్ష్యాల సాధనకు గల ఇబ్బందులను డైరెక్టర్ల సమక్షంలో చర్చించి తక్షణ పరిష్కారం మార్గాలు సూచించారు. ఈ ఏడాది



నిర్దేశించుకున్న లక్ష్యాలన్ని సాధించడానికి ప్రతీ ఏరియా జీఎం తన కింది అధికారులు, ఓవర్ బర్డెన్ యాజమాన్యంతో సమీక్షిస్తూ సమన్వయం చేసుకొని ముందుకు సాగాలన్నారు. ఆర్థిక సంవత్సరంలో ఇది చివరి నెల అయినందువల్ల ప్రతీ రోజు ప్రతీ షిఫ్టు ఎంతో విలువైందని అన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు సత్యనారాయణరావు, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఈడీ జే.ఆల్విన్, జీఎంలు ఎం.సురేష్, జే. సురేష్, జీఎంలు జేవీఎల్ గణపతి, దేవేందర్, సాయిబాబా తదితరులు పాల

# వేసవిలో మంచినీటి సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*

వేసవిలో మంచినీటి సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంచినీరు సరఫరా, మున్సిపాలిటీలు, పంచాయతీల పరిధిలోని గ్రామ ప్రజలకు నీటి కోసం రాకుండా ముందస్తు ప్రణాళికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వేసవిలో జిల్లాలో ఎలాంటి నీటి ఎద్దడి రాకుండా అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మోటార్ రిపేర్లు, హ్యాండ్ పంపు రిపేర్ చేయించి సిద్దంగా ఉంచుకోవాలని చెప్పారు. గ్రామ పంచాయతీలలో నీటి పరిశుభ్రత, నీటి సరఫరాపై సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లు రోజువారీ సమీక్ష జరుపుకోవాలని అన్నారు. రాబోయే ఎండలో కాలం తీవ్రంగా





ఎండలు ఉండే అవకాశం ఉన్నందున భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టనున్నందున అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గత మూడు సంవత్సరాలలో తీవ్ర నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి వాటి నివారణకు యాక్షన్ ప్లాన్స్ సిద్దం చేయాలన్నారు. నీటి ఎద్దడి గల ప్రాంతాలలో అవసరమైన వ్యవసాయ బోర్లను అద్దె ప్రాతిపదికన వినియోగించుకోవాలన్నారు. మున్సిపాలిటీలలో, గ్రామ పంచాయతీలలో ఉన్న మంచినీటి ట్యాంకులను ప్రతీనెలా 1, 11, 21 తేదీల్లో విధిగా శుభ్రం చేయాలన్నారు. పారిశుధ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలని ఇది నిరంతర ప్రక్రియ అని ప్రతీ శుక్రవారం డ్రై డేగా పరిశుద్ధతపై దృష్టి సారించి మున్సిపాలిటీలు, గ్రామాలు శుభ్రపర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ విద్యాచందన, జెడ్పీ సీఈవో ప్రసూన రాణి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామిలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణ


**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**- పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు అనుమతించవద్దు**

*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*

ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి







శాంతికుమారి, డీజీపీ, రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి 19వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు , మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, దీనికోసం పకడ్బందీ ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. ఇంటర్, పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో పలికి ఎవరు సెల్‌ఫోన్ తీసుకొని వెళ్లడానికి వీలులేదని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని, కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ చిన్న పొరపాటు కూడా జరగకుండా సజావుగా పరీక్ష నిర్వహించాలని సీఎస్ సూచించారు. అనంతరం కలెక్టర్ ప్రియాంక ఆల సంబంధిత అధికారులతో మాట్లాడారు. పరీక్షా కేంద్రాలకు, ఎవరు సెల్‌ఫోన్ తీసుకొని రావొద్దని, ఈ అంశాన్ని మరోసారి స్పష్టం చేస్తూ ప్రతీ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన, జెడ్పీ సీఈవో ప్రసూన రాణి, ఇంటర్మీడియట్ అధికారిని సులోచన, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారీ, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ రమేష్, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తల్లాడలో బైక్ ర్యాలీ



*తల్లాడ, మార్చి 01, ప్రభాతవార్త*

ఖమ్మంలో మార్చి 4, 5 తేదీలలో జరిగే సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ మహాసభల సందర్భంగా ఈ నెల 3వ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి పెవలియన్ గ్రౌండ్ వరకు జరిగే మాస్ ర్యాలీ అరుణోదయ కళాకారుల డప్పు, డ్యాన్స్‌లతో, కోలాటాలతో జరిగే భారీ ర్యాలీను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కల్లూరు డివిజన్ కార్యదర్శి ఏ. వెంకటరెడ్డి, ఎస్‌కె. లాల్‌మియా, డి. శ్రీనివాసరావు, కె. వెంకటేష్, పి. నాగుల్‌మీర, రాజారత్నం, నాగేశ్వరరావు, ఖాజామియా, శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

## చెరుకుపల్లిలో ఉచిత వైద్య శిబిరం

*సత్తుపల్లి, మార్చి 1, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం ఓసీ ప్రభావిత మరియు పరిసర గ్రామాలకు సింగరేణి సంస్థ చేపడుతున్న మౌలిక మరియు వసతి కల్పనలో భాగంగా చెరుకుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని సింగరేణ కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలెం రాఆదేశానుసారం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ వైద్యశిబిరానికి ముఖ్య అతిధిగా కిష్టారం ఓసీ ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు హాజరై ప్రారంభించారు. సింగరేణి వైద్యులు డా. శిరీష, వైద్య బృంధం ఆయా పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరప లలిత జగదీష్, సంక్షేమాధికారి సంధీప్, చెరుకుపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## మోక్ష రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎంపి బండి

*సత్తుపల్లి, మార్చి 1, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ అన్నపూర్ణ సహిత మోక్ష రుద్రేశ్వర స్వామివారిని హెటిరో డ్రగ్ అధినేత, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యు లు శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి మర్యాధపూర్వకంగా స్వాగతం శ్రీ రుద్రేశ్వర స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఎంపి బండి పార్థసారథి వెంట గ్రంథాలయ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, తదితర ప్రముఖులున్నారు.

## చోరీ కేసులో వ్యక్తికి జైలుశిక్ష

*కొత్తగూడెం, మార్చి 1 - ప్రభాతవార్త:*

దొంగతనం కేసులో వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సాయిశ్రీ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి.. కొత్తగూడెం కూలీలైన్‌కు చెందిన మచ్చ రాము (16.7.2023)న రెండు ఫోన్లు దొంగిలించారని, వాటి విలువ రూ.20 వేలు ఉంటుందని త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో 29.7.2023న ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై జీవన్‌రాజు కేసు నమోదు చేసి దర్యాప్తులో పోలీసులు మహబూబాబాద్ జిల్లా కొరివి మండలం లింగాతండాకు చెందిన మాలోత్ రూపులాల్ సెల్‌ఫోన్లు దొంగిలించాడని నిర్ధారించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. మాలోత్ రూపులాలపై నేరం రుజువు కాగా 8 నెలల జైలుశిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ విశ్వశాంతి నిర్వహించగా, లైజన్ ఆఫీసర్ హరిగోపాల్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ సహకరించారు.




# ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రవేశాలకు విద్యార్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం, ప్రభాతవార్త :* 2024 -2025 విద్యాసంవత్సరానికి గాను భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో 08 (భద్రాద్రికొత్తగూడెం -07, ఖమ్మం 01) తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాల్లో 6వ తరగతిలో ఇంగ్లీష్ మీడియం నందు (సీబీఎస్ఈ) సిలబస్‌లో ప్రవేశం పొందుటకు గాను, గిరిజన బాలికల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాలయాలు గండుగులపల్లి, పాల్వంచ, గుండాల, టేకులపల్లి, చర్ల, దుమ్ముగూడెం, ములకలపల్లి, సింగరేణిలో నడుపబడుతున్నవని ఆయన అన్నారు. ఇట్టి పాఠశాలల్లో ప్రవేశం కొరకు ధరఖాస్తు చేసుకునే గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఈ నెల22వ తేదీ వరకు అంతర్జాలం (ఆన్‌లైన్) ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని, అట్టి అభ్యర్థులు హెచ్‌టీటీపీ//టీఎస్ఈఎంఆర్ఎస్.తెలంగాణ.జీవో వి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థిని, అభ్యర్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇట్టి పాఠశాలలో ప్రవేశం పొందగోరు వారు కావాల్సిన పూర్తి సమాచారం కొరకు సమీపంలోని ఏదైనా గిరిజన ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాల్లో సంప్రదించాలని గిరిజన విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రవేశం పొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను నిష్ణాతులైన అధ్యాపక బృందంచే అందిస్తూ ప్రభుత్వ అందించే అన్ని రకాల ఉచిత సదుపాయాలను కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు.



## ప్రతి నెల ఎలక్ట్రికల్ యూనియన్ సమావేశాలకు సభ్యులు హాజరుకండి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎలక్ట్రికల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చుక్కా సుధాకర్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి నెల 1వ తేదీన ఎలక్ట్రికల్ యూనియన్ సమావేశం జరుగుతుందని, కొత్తగా యూనియన్ ఎన్నికలకు పేర్లను సభ్యులు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. మీ సేవాలో లేబర్ కార్డుకు సంబంధించిన ఆన్‌లైన్, క్లెయిమ్స్ సదుపాయం పనిచేయనందున రెన్యువల్‌కు ఇబ్బందికరంగా మారిందని, ఈ సమస్యను భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకుని వెళ్ళి కార్మికుల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి నెల సమావేశానికి హాజరు కాని సభ్యులను యూనియన్ నుండి తొలగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ యూనియన్ కార్యదర్శి ఎస్కే రహీం, చీపుర్ల శ్రీనివాస్, నాగేంద్ర, అనిల్, పుల్లారావు, నాగు, ప్రదీప్, లోకేష్, తదితర సభ్యుల పాల్గొన్నారు.

## భద్రాద్రి రామమందిరాన్ని టెంపుల్ సిటీగా ప్రకటించాలి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు ఫలో భద్రాచలం బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా దీక్ష కార్యక్రమాన్ని డా.శంకర్‌నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ .. బీజేపీ పార్టీ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి ఇసుకంత అభివృద్ధి కూడా చేయలేదు కానీ, బీజేపీ పార్టీ విజయసంకల్ప యాత్ర అని భద్రాచలం నుండి ప్రారంభించడం సిగ్గుచేటు అని విమర్శించారు. అయోధ్య రాముడికి వేలకోట్లు ఖర్చుపెట్టి రామమందిరాన్ని నిర్మించినప్పుడు, భద్రాద్రి రాముడు ఆలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నంతకాలం మాయమాటలతో భద్రాద్రికి ఇచ్చిన హామీలు తప్పి ఒక్క రూపాయి నిదులు ఇవ్వలేదని, దానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, అదేవిధంగా ఎంపీ ఎన్నికల్లో బీజేపీ కూడా ఓడిపోతుందని జోష్యం చెప్పారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే భద్రాచలాన్ని వెంటనే టెంపుల్ సిటీగా ప్రకటించాలని, భద్రాచలంను రూ.2వేల కోట్లతో అభివృద్ధి చేయాలని, సెంట్రల్ రైల్వే స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని, నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న భద్రాచలంలో తిరుపతిలో ఉన్న స్విమ్స్ మాదిరిగానే భద్రాచలంలో కూడా ఎమ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరి తరుణ్‌మిత్ర, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పసుపులేటి వీరబాబు, సిరాజ్, టిజె శివ, సత్యనారాయణ, సత్తిరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు దాసరి సాంబ, తదితర సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్పవృక్ష నారసింహుని దర్శనం మా పూర్వజన్మసుకృతం

**-డీఎస్వో రుక్మిణీదేవి**

*భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :*



భద్రగిరిలో కోరిన కోరికలు తీర్చే కల్పవృక్ష నారసింహ స్వామిని శుక్రవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా సివిల్‌సప్లై అధికారిణి రుక్మిణీదేవి దర్శించుకుని ముడుపులు కట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఇక్కడ కొలువై ఉన్న కల్పవృక్ష నారసింహస్వామి చూపుతున్న లీలలు విని నేడు ఇక్కడికి వచ్చామని, నిజంగా ఇక్కడ స్వామి వారి దర్శనం తెలియని తన్మయత్వాన్ని నింపుతుందని, ఇక్కడ ఏదో తెలియని మహిమ ఉందని అన్నారు. ఆశ్రమం వ్యవస్థాపకుడు డా.కృష్ణచైతన్య స్వామి ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు చేపించారు.

## హాస్టల్ డైలీవేజ్ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :* ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని హాస్టల్ డైలీవేజ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. హాస్టల్ డైలీవేజ్ వర్కర్స్ తమ సమస్యలు పరిష్కరించాలని గత మూడు రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు సీపీయం సంపూర్ణ మద్దతు తెలిపిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మచ్చా మాట్లాడుతూ .. పీఎంహెచ్ హాస్టల్స్‌లో అవుట్‌సోర్సింగ్‌గా పనిచేస్తున్న కార్మికులకు సక్రమంగా జీతాలు ఇవ్వకపోవడం చాలా ఇబ్బంది పడుతున్నారని, వారికి ప్రతి నెల సక్రమంగా జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం రూ.15,600లు జీతం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం చేసే పోరాటాలకు సీపీయం సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలి

**-కస్థాల వెంకటేశ్వరరావు**

*సారపాక, ప్రభాతవార్త :*



గ్రామస్థాయిలో పరిపాలన సౌలభ్యం కొరకు ఏర్పాటు చేసిన గ్రామ రెవెన్యూ అధికారుల పాత్ర కీలకం అని వీఆర్వోల జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రస్తుత టీజీవోస్ జిల్లా కోశాధికారి కస్థాల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్వోల కారుణ్య నియామకాలు చేపట్టాలని రెవెన్యూ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వులకు వీఆర్వోల కుటుంబాల్లో సంబురాలు మిన్నంటాయని, ప్రతి వీఆర్వోల కుటుంబాలు ప్రభుత్వానికి రుణపడి ఉంటాయని అన్నారు. కారుణ్య నియామకాల కొరకు ప్రత్యేక చొరవ చూపిన జిల్లా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వరిపంటలను సందర్శించి జిల్లా వ్యవసాయాధికారి

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండలంలోని కేశవాపురం, దండుపేట గ్రామాలలో క్షేత్రస్థాయిలో వరి పంట పొలాలను రైతులతో కలిసి జిల్లా వ్యవసాయాధికారి బాబురావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ .. వరి పంటలో కాండ తొలుచు, పురుగు నివారణకు, కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 50 శాతం ఎస్పీ ఒక గ్రామం లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, లేదా కార్బో ఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరానికి 10 కేజీలు వేసుకోవాలని సూచించారు. అలాగే మండలంలో కొత్తగా పోడు పట్టాలు పొందిన రైతులు పీఎం కిసాన్ కొరకు ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శివరామప్రసాద్, ఏఈవో అఫ్రిద్, రైతులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించిన నోడల్ అధికారి

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల ఎల్ఎల్ఎన్ నోడల్ అధికారి ఎం. యదునందన్‌రాజు, సారపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ హెచ్. దూదలు పాఠశాలల సందర్శనలో భాగంగా శుక్రవారం ఎంపీపీఎస్ బత్తులనగర్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అందిస్తున్న అభ్యసన స్థాయిలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# నిరుద్యోగుల్లో మనోధైర్యం నింపిన డిఎస్‌సి నోటిఫికేషన్


## మిగిలిపోయిన బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

*బోనకల్, మార్చి 01, ప్రభాతవార్త*

ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం వేలాదిమంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్న కల, ఉద్యోగాల కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడిన తెలంగాణ నిరుద్యోగుల ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయడం మంచి పరిణామం అని తెలంగాణ నిరుద్యోగుల దళిత మేధావుల ఫోరం కౌన్సిల్ సభ్యులు యంగల అమరయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్ విడుల చేయడం నిరుద్యోగులకు ఊరటనిచ్చిందన్నారు. ప్రభుత్వం గుర్తించిన 25వేల ఉద్యోగాల ఖాళీల భర్తీలో మొదటి విడతగా ఈ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల్లో



ఆత్మస్థైర్యం నింపిందని, 2002 తర్వాత ఖమ్మం జిల్లాలో జిఓ నెంబర్ 3 ఆదివాసీ చట్టం ద్వారా విద్య, ఉపాధి అవకాశాల్లోని వాటా కోల్పోయి అనేక మంది డిగ్రీలు, పీజీలు చేసి వయోపరిమితి పెరగడం ద్వారా ఉన్నత విద్యావంతులు సైతం ఉద్యోగ అవకాశాలు లేక కుటుంబ పోషణలో చిన్నా, చితక ప్రయివేటు ఉద్యోగాలు చేసుకుంటూ ఉపాధిలో భద్రత లేక నిరాశ నిస్పృహలో బతుకున్న తరుణంలో కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలోని ఇబ్బడి ముబ్బడిగా ఉద్యోగాలు వస్తాయని వేయికళ్లతో ఎదురు చూసిన నిరుద్యోగులకు గత ప్రభుత్వం నిరాశ పరిచిందని, గ్రూప్1 లాంటి ఉన్నత గ్రేడ్ పోస్టులు నిర్వహణలో వైఫల్యం చెందిందని ఎన్నోఏళ్లుగా మిగిలి ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులు సైతం భర్తీ చేయలేదని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో చొరవ తీసుకోవడం ద్వారా నిరుద్యోగులకు మనోధైర్యాన్ని నింపిందని నూతనంగా నోటిఫికేషన్లు విడుదల చేయడమే కాకుండా బ్యాగ్‌లాగ్ పోస్టులు భర్తీలో కూడా చొరవ చూపాలని అన్నారు. ఉద్యోగాల భర్తీలో కూడా చొరవ చూపాలని ఆయన అన్నారు. ఉద్యోగాల భర్తీలో 70శాతం పోస్టులను డైరెక్టు రిక్రూట్‌మెంట్ విధానం ద్వారా భర్తీ చేసి 30శాతం ఉద్యోగాలను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయడం మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.




## పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

### సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



*బోనకల్, మార్చి 01, ప్రభాతవార్త*

ఈనెల 4న ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని ఎంబిగార్డెన్స్‌లో నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. మండలంలోని రాయన్నపేట అమరజీవి తూము ప్రకాశరావు భవన్‌లో శాఖ సమావేశాన్ని శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచందర్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ అనుసరించే రాజకీయ విధానంపై నిర్ణయం తీసుకునే ఈ నిర్ణయంలో మండల సిపిఐ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, బాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోల్లోజు అయోధ్య, దండి సురేష్, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కార్యదర్శులు పోటు ప్రసాద్, ఎస్‌కె.సాబీర్ పాషాలు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, మండల నాయకులు, సహకారం సంఘం డైరెక్టర్ కొంగర రామారావు, తోటపల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు ఆదాయ వనరుగా మారిన మధిర శివరాత్రి తిరునాళ్లు

### పర్మిషన్లు నిల్... దోపిడీ ఫుల్-చిరు వ్యాపారులపై పన్నుల భారం- భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించటంలో నిర్లక్ష్యం

### పలుకుబడి కలిగిన వారికి పాసుల జారీ -పేదప్రజల నుంచి రూ.70నుంచి రూ.100 వసూలు

*(మధిరరూరల్-ప్రభాతవార్త):*

ఉమ్మడి ఖమ్మంజిల్లాలోనే దక్షిణ కాశీగా పేరొందిన మధిరలోని శ్రీ మృత్యుంజయస్వామి దేవాలయంలో ప్రతి ఏటా మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటారు.



ఐదురోజులపాటు జరిగే మహాశివరాత్రి తిరునాళ్లకు తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లోని పలు మండలాలకు చెందిన భక్తులు లక్షలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయం పక్కనే వైరా నది ఉండటంతో వేలాదిగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి చనిపోయిన తమ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులకు పిండప్రధానాలు చేస్తుంటారు. ఇంత ప్రాధాన్యత కల్గిన ఈ ఆలయం వద్ద భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించటంలో దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు ప్రతి ఏటా



విఫలమవుతున్నారనే ఆరోపణలు భక్తుల నుంచి విన్పిస్తోన్నాయి. ఇదిలా ఉంటే మహాశివరాత్రి తిరునాళ్లకు ఇంకా కేవలం ఆరురోజుల సమయం మాత్రమే ఉన్నప్పటికీ ఇంతవరకు ఆలయ ఉత్సవ కమిటీని నియమించకపోవడంతో ఏర్పాట్లు నత్తనడకన సాగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా దేవాదాయ, ధర్మాదాయశాఖ అధికారులు స్పందించి ఆలయ ఉత్సవ కమిటీని నియమించి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయించాలని భక్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**దళారులకు ఆదాయ వనరుగా మారిన తిరునాళ్ళు...**

తిరునాళ్లలో ఏర్పాటుచేసే జయింట్‌వీల్, బ్రేక్ డ్యాన్స్, హంస ఇతర ఆహ్లాదకరమైన ఏర్పాట్లు ఒక్కోదాన్ని వేలంపాట ద్వారా దక్కించుకున్న దళారులు తమ ఇష్టానుసారంగా ధరలను పెంచి పేద, మధ్యతరగతి ప్రజలను దోచుకుంటున్నారు. ఒక్కోదానికి రూ.70నుంచి రూ.100 వసూలు చేస్తూ దళారులు తిరునాళ్లను ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు. గత ఏడాది జరిగిన తిరునాళ్లలో దళారులు అధిక రేట్లు వసూలు చేయడంతో ఐదురోజులపాటు జరగాల్సిన తిరునాళ్లు కేవలం మూడురోజులకే ముగిశాయి. సాధారణ కూలీ, పేద రైతుల విషయానికొస్తే రోజుకు రూ.500సంపాదిస్తే కుటుంబంలో నలుగురికి జయింట్‌వీల్, బ్రేక్ డ్యాన్స్, హంస మూడురకాల ఖర్చులకు రూ.1200వరకు ఖర్చుచేయాల్సి దుస్థితి నెలకొంది.



**పర్మిషన్లు నిల్... దోపిడీ ఫుల్**

తిరునాళ్లలో ఆహ్లాదకర వస్తువుల ఏర్పాటుకు విద్యుత్, ఫైర్ తదితరశాఖల నుంచి పర్మిషన్లు తీసుకోవాల్సి ఉండగా దళారులు పర్మిషన్లను గాలికి వదిలేసి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు విన్పిస్తోన్నాయి. ఆహ్లాదకర వస్తువుల ద్వారా ప్రజల నుంచి లక్షలాదిరూపాయల దోపిడీకి చూపించిన శ్రద్ధ జరిగే ప్రమాదాలపై లేదనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. గత ఏడాది తిరునాళ్లలో



ఆహ్లాదకర వస్తువులను ఏర్పాటుచేయగా తక్కువ ఎత్తులో కరెంట్‌వైర్లు వేలాడుతూ కన్పించటంతో భక్తులు, స్థానికులు నిరసన తెలపడంతో మూడురోజులకే తిరునాళ్లను ముగించేశారు.

చిరువ్యాపారులపై పన్నుల భారం...

దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసుకొనే కొబ్బరికాయలు, పిల్లలు కొనుగోలు చేసే బూరలు, బొమ్మలు, ఆటవస్తువులు తదితర విక్రయాలపై కొందరు పన్నుల రూపంలో తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. దీంతో చిరువ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కొందరు చేతివాటాన్ని ప్రదర్శిస్తుండటంతో దేవాలయ ప్రాంగణంలో వ్యాపార దుకాణాలు ఏర్పాటుచేసుకొనేందుకు చిరువ్యాపారులు జంకుతున్నారు.

**భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించటంలో నిర్లక్ష్యం...**

ఇదిలా ఉంటే తమకు కనీస సౌకర్యాలు కల్పించటంలో దేవాలయ కమిటీ వారు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. వైరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన మహిళా భక్తులు దుస్తులు మార్చుకొనేందుకు సరైన వసతి లేకుండాపోతుందని, దీంతో పలువురు మహిళలు నది ఒడ్డున ఉన్న ఏపుగా పెరిగిన చెట్లలో దుస్తులు మార్చుకోవాల్సిన దుస్థితి



ఏర్పడుతుందని వాపోతున్నారు. మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకుండాపోయింది. ఆలయ అధికారులు స్పందించి తమకు కనీస సౌకర్యాలు కల్పించాలని మహిళా భక్తులు కోరుతున్నారు.

**పలుకుబడి కలిగిన వారికి ఉచిత పాస్‌ల జారీ... పేదలకు రూ.100వరకు వసూలు**

భక్తిశ్రద్ధలతో ఐదురోజులపాటు జరగాల్సిన మహోత్సవాలు కేవలం కొందరి వ్యక్తుల లాభాల కోసం, నాయకుల ప్రచారాల కోసం నిర్వహిస్తూ సాధారణ ప్రజలపై ధరల భారం మోపి దోచుకుంటున్నారనే విమర్శలు విన్పిస్తోన్నాయి. తిరునాళ్లలో జయింట్‌వీల్, బ్రేక్ డ్యాన్స్, హంస తదితర ఆహ్లాదకర వస్తువులకు పట్టణంలో పలుకుబడిన వారికి, ఉద్యోగస్తులకు నిర్వాహకులు ఉచితంగా పాస్‌లు జారీ చేసి తమ నుంచి రూ.70నుంచి రూ.100వరకు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉచితంగా ఇచ్చే పాస్‌లను ఆపివేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆహ్లాదకర వస్తువుల ధరల టిక్కెట్లను రూ.25నుంచి రూ.50 వసూలు చేయాలని రైతు కూలీలు, పేదలు డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు స్పందించి శివరాత్రి తిరునాళ్లలో భక్తులకు కనీస సౌకర్యాలైన స్నానాలు ఘట్టాలు, వసతి గదులను ఏర్పాటుచేయడంతోపాటు ఆహ్లాదకర వస్తువులకు వసూలు చేసే ధరలను నియంత్రించాలని భక్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**ఆహ్లాదకర వస్తువుల ధరలు తగ్గించాలి**

**బెజవాడ రవిబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు**



తిరునాళ్ల సందర్భంగా జయింట్‌వీల్, హంస, బ్రేక్‌డ్యాన్స్ తదితర ఆహ్లాదకర వస్తువులకు రూ.70నుంచి రూ.100వసూలు చేయటం సరైంది కాదు. పేద, మధ్యతరగతి ప్రజలకు అనువైన ధరలను తీసుకోవాలి. రైతుకూలీలు, పేదలకు అనువుగా ఈ ధరలను రూ.25నుంచి రూ.50వరకే తీసుకోవాలి.

**చిరువ్యాపారులపై మధ్యదళారీల వత్తిడి లేకుండా చూడాలి**

**మందా సైదులు, సీపీఎం మండల కార్యదర్శి**



ఆలయ పరిసరాల్లో వ్యాపార దుకాణాలు ఏర్పాటుచేసుకునే చిరువ్యాపారులపై పన్నుల భారాన్ని తగ్గించాలి. కొందరు మధ్యదళారీలు చిరువ్యాపారులను బెదిరిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. చిరువ్యాపారులపై మధ్యదళారీల వత్తిడి లేకుండా చూడాలి.

## ఇళ్ల స్థలం లేని పేదలకు ప్రభుత్వ భూమి తక్షణమే పంపిణీ చేయాలి



జూలూరుపాడు, మార్చి 1 - ప్రభాతవార్త: మండలంలోని పడమటి నర్సాపురం రెవెన్యూ 162లో ఉన్న ప్రభుత్వ భూమిని తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి యాసా నరేష్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ భూమిగా పేర్కొంటున్న ప్రాంతంలో జెండాలు చేతపట్టుకొని ఆందోళన చేశారు. గతంలో అనేక దఫాలుగా ప్రభుత్వం దృష్టికి నర్సాపురం 162లో గిరిజనేతర స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని మండలంలోని నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, లకావత్ శ్రీను, బానోత్ రూప, అభిమిత్ర, బొల్లి లక్ష్మయ్య, నాగేశ్వరరావు, భూక్యా బిచ్చు పాల్గొన్నారు.

## జెడ్పీ చైర్మన్ పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చిన నష్టమేమీ లేదు

### - ఎంపీపీ బదావత్ శాంతి



చుంచుపల్లి, మార్చి 1 - ప్రభాతవార్త: మండలంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, ఎంపీటీసీ కూసన వీరభద్రం, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌కాన్‌లు మాట్లాడుతూ... పక్క మండలంలో ఉన్న వ్యక్తిని తీసుకొచ్చి మా మండలంలో బీఆర్ఎస్ పార్టీ జెడీపటీసీ బీఫామ్ ఇచ్చి గెలిపించమని మాకు పార్టీ ఆదేశించగా మేమందరం కలిసి స్వయంకృషితో కంచర్ల చంద్రశేఖర్‌రావును జెడ్పీటీసీగా గెలిపించడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ ఆశీర్వాదంతో అతను జెడ్పీ వైస్ చైర్మన్‌గా, ఆ తర్వాత జెడ్పీ చైర్మన్‌గా పదవి పొందడం జరిగిందని, బీఆర్ఎస్ పార్టీలో ఉండి ఇన్ని పదవులు అనుభవించి ఈరోజు పార్టీ కష్టకాలంలో ఉంటే పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం సరికాదని, కంచర్ల పార్టీని వీడితే బీఆర్ఎస్ పార్టీకి వచ్చే నష్టం ఏమీ ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, బొమ్మిడి శ్రీకాంత్, రమాకాంత్, హమీద్, రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, మూడ్ జయరాం, తులసీరాం, ముత్యం, శ్రీరాం, సాల శ్రీనివాస్, యూసుఫ్, కన్నీ, బాచి, ముత్యాల రాజేష్, నగేష్, శివ పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు



చుంచుపల్లి, మార్చి 1 - ప్రభాతవార్త: ఎర్రగుంటలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో ప్రతిభ చూపిన చంద్రుగొండలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు. 9వ తరగి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి సాత్విక్, ఫైర్ ఫైటింగ్ రోబో ప్రాజెక్టు చేసి జిల్లా స్థాయిలో రెండో బహుమతి పొందాడు. సాత్విక్‌తో పాటు ప్రతిభ చూపిన మరో 8 మంది విద్యార్థులను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎస్‌బిఐ హెడ్ క్యాషియర్‌కు ఘనంగా వీడ్కోలు



చుంచుపల్లి, మార్చి 1 - ప్రభాతవార్త: విద్యానగర్‌కాలనీ ఎస్‌బీఐ బ్యాంకు హెడ్ క్యాషియర్ చిట్టూరి నాగరాజుకు ఘనంగా వీడ్కోలు పలికారు. రీజినల్ మేనేజర్ శ్రీనివాసరావు, బ్యాంకు మేనేజర్ బదావత్ జగన్, సిబ్బంది నాగరాజు దంపతులను సన్మానించారు. తన శేష జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు. నాగరాజు సేవలు మరువలేనివని కొనియాడారు. తన 38 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి అందరితో శభాష్ అనిపించుకున్నారని, ఒక బ్యాంకులో క్యాషియర్‌గా బాధ్యతలు నిర్వహించాలంటే ఏకాగ్రత ముఖ్యం అని, తను చేసే పని తప్ప వేరే ఏమీ ఆలోచించకుండా చేయాలని, చెక్కులు, పత్రాలపై సంతకాలు, ధృవీకరించడంలో కస్టమర్లకు మద్దతు అందించడం, రోజువారి నగదు ప్రవాహాన్ని నిర్వహించడం, రికార్డు చేయడం, అనుమానాస్పద లావాదేవీల గురించి వినియోగదారులకు తెలియజేయడం తదితర బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ వడ్డే ఆంజనేయ రమేష్‌కుమార్, హెచ్ఆర్ మేనేజర్ రవి, డిప్యూటీ మేనేజర్ కృష్ణమూర్తి, అసిస్టెంట్ మేనేజర్ రాకేష్, క్యాషియర్ సాయి లక్ష్మీ, సాయికృష్ణ, క్లర్క్ కిషన్ పాల్గొన్నారు.

## చుంచుపల్లి ఎంపీపీకి వినతి




చుంచుపల్లి, మార్చి 1 - ప్రభాతవార్త: మండలంలోని అంబేద్కర్‌నగర్ గ్రామం, నందాతండా పంచాయతీలో చేతి పంపులు పనిచేయకపోవడం వల్ల గ్రామంలో మంచినీటి అవసరాల నిమిత్తం తక్షణం వాటిని మరమ్మతులు చేపించాలని చుంచుపల్లి ఎంపీపీని గ్రామస్తులు కలిసి వినతి పత్రం అందించారు. ఎంపీపీ స్పందించి తక్షణమే వాటిని మరమ్మతులు చేపట్టాలని సిబ్బందికి చెప్పారు. శనగ లక్ష్మణ్, తుంపురు శివ, మేదరి నాగరాజు, బడుగు నరసింహారావులు పాల్గొన్నారు.

## గ్రేస్ నెట్‌కేఫ్‌ను ప్రారంభించిన రజాక్



కొత్తగూడెం, మార్చి 1 - ప్రభాతవార్త: కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రేస్ నెట్‌కేఫ్‌ను ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ నెట్ సెంటర్ వల్ల పరిసర ప్రాంత ప్రజలకు చాలా ఉపయోగపకరంగా ఉంటుందని, అదే విధంగా నిహారిక, ప్రవీణ్ దంపతులకు ఈ బిజినెస్ ద్వారా మంచి పేరు ప్రఖ్యాతలు గడించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ దంపతులు, బుచ్చయ్య, అజీజ్‌ఖాన్, నాగేశ్వరరావు, సకినాల సమ్మయ్య, కిరణ్, లెనిన్‌బాబు, గుబ్బల భాస్కర్, టీఎస్ నరసింహ, మంతెన శాంతికుమార్, రమేష్, డాక్టర్ రాము, గోల్కొండ నవీన్, ఆరె నాగభూషణం, రాజేశ్వరరావు, యాకయ్య, దుర్గా, సుధాకర్, మోహన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు కుటుంబానికి చెక్కు అందజేత



కొత్తగూడెం, మార్చి 1 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్‌లోని ఎస్అండ్‌పీసీ విభాగంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిసూనత కోవిడ్‌తో 08.08.2020న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు సీతాలం సత్యకృష్ణ మృతి చెందారు. అందుకు సంబంధించిన కోవిడ్ ఎక్స్‌గ్రేషియా రూ.15 లక్షల చెక్కును మృతుడి భార్య వెంకటసత్యవతి, తల్లి పార్వతి, కుమారుడు సత్యనాగయశ్వంత్, కుమార్తె సత్యసాయిశ్రీలకు శుక్రవారం జీఎం పర్సనల్ బీఆర్ దీక్షితులు చేతుల మీదుగా అందించారు. సంస్థ అందజేసిన ఈ చెక్కును కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం (సెక్యూరిటీ) వేణుమాధవ్, కార్పోరేట్ సెక్యూరిటీ అధికారి ఎండీ జాకీర్‌హుస్సేన్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఎన్‌వీ రమణ, యూనియన్ ప్రతినిధులు రమణమూర్తి, త్యాగరాజన్, పీతాంబరం, సోమిరెడినడ, ప్రభాకర్, సెక్యూరిటీ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 7న నాలుగో తరగతి ఉద్యోగస్తుల గృహ నిర్మాణ సహకార సంఘం సమావేశం

కొత్తగూడెం, మార్చి 1 - ప్రభాతవార్త: జిల్లాలోని నాలుగో తరగతి ఉద్యోగస్తుల గృహ నిర్మాణ సహకార సంఘం ద్వారా ఈ నెల 7వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యాలయంలో మహాజన మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని సభ్యులు తెలిపారు. 2016లో సొసైటీ సంఘ సభ్యులుగా ఉన్న వారందరూ కూడా హాజరుకావాలని కోరారు. ఈ మీటింగ్‌కు హాజరుకాని వారిని కొత్తగూడెం తాలూకాలో ప్రస్తుతం ఉద్యోగం చేయనివారిగా భావించి సొసైటీలో లేరని వారి పేరును సొసైటీ నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం తాలూకాలో పనిచేసే వారు మాత్రమే హాజరుకావాలని అన్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన రామకృష్ణ



జూలూరుపాడు, మార్చి 1 - ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎంఆర్‌పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు మోదుగు రామకృష్ణ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలకు మాదిగ జాతికి అంకితం చేశారని అన్నారు. గత 30 సంవత్సరాల నుంచి సుదీర్ఘ పోరాటంలో ఎంఆర్‌పీఎస్ ఎన్నో త్యాగాలు ఎన్నో అవమానాలు బాధలు భరిసూనత గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఉద్యమం నడుస్తుందంటే మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు నరసింహారావు, మోదుగు మణికుమార్, పోతురాజు ఆనందరావు, ప్రవీణ్, చాపలమడుగు కిరణ్, మంద కృష్ణ, పోతురాజు శ్యాం, మంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్యుడు సేవాలాల్ మహారాజ్

**- గిరిజనుల అభ్యున్నతికి సేవాలాల్ అందించిన సేవలు శాశ్వతం**
**- నియోజకవర్గంలో బంజారాభవన్, కొమరంభీం భవన్ నిర్మాణానికి కృషి**
**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 1 - ప్రభాతవార్త:*

అనాథలను, అభాగ్యులను, నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వారి జీవితాలకు భరోసా కల్పించిన బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ధన్యజీవి అని, ఆయన అడుగుజాడల్లో నేటితరం బంజారాలు ప్రయాణించాల్సిన అవసరం ఉందని





కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలంలోని బోరింగ్‌తండా గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అధికారిక ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు. తొలుత ఏర్పాటు చేసిన అధికారిక ఉత్సవంలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్‌ను కట్ చేశారు. పేదరికం, నిరక్షరాస్యత, నాగరికత కారణాలతో లంబాడా గిరిజనులు చేద వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా కృషి చేశాడన్నారు. భక్తిభావం, సేవాగుణం, కలిగిఉన్న సేవాలాల్ నిస్సహాయకులకు సేవ చేస్తూనే చెడుమార్గంలో పయనించే వారికి దిశానిర్దేశం చేస్తూ సమాజహితం కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. సేవాలాల్‌ను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన చట్టాలను నిరుగారుస్తూ హక్కులను లాక్కుంటున్న పాలకులపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, తహసీల్దార్ పుల్లయ్య, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ కేఆర్‌కేవీ ప్రసాద్,



చుంచుపల్లి తహసీల్దార్ కృష్ణ, ఏఈ రామకృష్ణ, డీటీలు లక్ష్మణ్, అంజద్ పాషా, వినయ్ శీల, ఆర్ఐ లక్ష్మీదేవిలప్లి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్‌రెడ్డి, మురళి, సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## త్రీటౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన శివప్రసాద్




*కొత్తగూడెం క్రైం, మార్చి 1 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం త్రీటౌన్ సీఐగా కే.శివప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఏడూళ్ల బయ్యారం నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. కొత్తగూడెం త్రీటౌన్ సీఐగా పనిచేస్తున్న మురళి ఖమ్మం సీబీఎస్1గా ఖమ్మంకు వెళ్లారు.

## త్రివేణిలో ఘనంగా ఫన్‌ఫెస్ట్, ఫేర్‌వెల్




*లక్ష్మీదేవిపల్లి, మార్చి 1 - ప్రభాతవార్త:*

స్థానిక త్రివేణి పాఠశాలలో ఫన్‌ఫెస్ట్, ఫెర్‌వేర్ ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్టీసీ డీఎం వెంకటేశ్వరరావు, కృష్ణవేణి కాలేజీ డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, కరస్పాండెంట్ మాచవరపు కోటేశ్వరరావులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను, కళా దృష్టిని వెలికితీస్తాయని అన్నారు. కృషితోఏ నాస్తి దుర్భిక్షం అని చెప్తూ 7+8+9 ఫార్ములాను వివరిస్తూ 7 గంటలు నిద్ర, 8 గంటలు చదువు, 9 గంటలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, కృష్ణవేణి డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, సీఆర్వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్‌లు పాల్గొన్నారు.

## పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన

*పాల్వంచ అర్బన్, మార్చి 1 - ప్రభాతవార్త:*

మండలంలోని కిన్నెరసాని రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. డీఈవో వెంకటేశ్వర చారీ, అటవీశాఖ రేంజర్ శ్రీనివాస్‌లువిద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు, ఎన్‌జీసీ ప్రతినిధి చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ గోవర్ధన్, సాగర్ ఫణి, అర్జున్, హేమలత, రాజేంద్రప్రసాద్, థామస్ పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



*పాల్వంచ, మార్చి 1 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాత పాల్వంచలోని 2వ వార్డు హరిజనవాడలో కొత్వాల పర్యటించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి కొత్వాల మాట్లాడారు. ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ పంపిణీ పథకాలను ప్రారంభించామన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. అనంతరం వేణ/గోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొత్తపల్లి సోమయ్య, చర్ల వెంకటప్పయ్య, మిర్యాల అలివేలు, మిర్యాల వెంకటేశ్వర్లు, గండు భరత్‌లు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు నివాళులు

*జూలూరుపాడు, మార్చి 1 - ప్రభాతవార్త:*

మాదిగ జాతి భవిష్యత్తు కోసం కుటుంబాలను కూడా మర్చి జాతి ఎదుగుదలే ముఖ్యమని ప్రాణాలు సైతం తానయగం చేసిన మాదిగ అమరవీరులకు మండల ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతి కోసం అమరులైన వారి స్ఫూర్తితో ముందుకు సాగుతామని ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెంగల గురునాథం, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు దిబ్బందుల సాయికుమార్, ఎంఆర్‌పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు చాపలమడుగు నరసింహారావు, మంద వెంకటేశ్వర్లు, కత్తి నాగయ్య, మంద మాధవరావు, కోట దేవయ్య, మందబాబు పాల్గొన్నారు.




## పాఠశాలకు ఆర్థికసాయం



*పాల్వంచ, మార్చి 1 - ప్రభాతవార్త:*

లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ ఆధ్వర్యంలో పాల్వంచలోని గట్టాయిగూడెం ప్రభుత్వ పాఠశాలకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. లయన్స్ క్లబ్ గౌరవ సభునయడు చాట్ల శ్రీనివాసరావు పుట్టినరోజు కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల నడుమ జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల చదువులకు అవసర నిమిత్తం రూ.10 వేలు నగదుగా స్కూల్ హెచ్‌ఎం బి.రేణుకకు అందించారు. పిల్లలకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రరమంలో ముఖ్య అతిథిగా గ్లోబల్ సర్వీస్ టీం కో కన్వీనర్ లయన్ ఆరుద్ర సత్యనారాయణ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో తమ పుట్టినరోజు జరుపుకున్న చాట్ల శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సేమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు తమతమ శక్తి మేరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల నడుమ పుట్టినరోజు, పెళ్లి రోజులు ఇలాంటి శుభ కార్యక్రమాలు జరుపుకొని వారి చదువులకు కావాల్సిన ఆర్థిక చేయూత అందించడం ఈ సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ చేపూరి బ్రహ్మచారీ, మాడిశెట్టి రాజమనోహర్, పుట్టా నాగేశ్వరరావు, పోర్టు సతీష్, శ్రీను, టీచర్లు అరుణ, సుజాత, పేరెంట్స్ నాగజ్యోతి, సైనాసుజాన్, సలీం, సుజాత, జయ పాల్గొన్నారు.

## తూము చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల



*లక్ష్మీదేవిపల్లి, మార్చి 1 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తూము చౌదరికి ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. లోతువాగులోని ఆయన స్వగృహానికి వెళ్లి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, గండు భరత్‌లు పాల్గొన్నారు.

## జామియా మసీద్ సదర్‌గా షమీహుస్సేన్



*చంద్రుగొండ, మార్చి 1 - ప్రభాతవార్త:*

మండల కేంద్రం చంద్రుగొండలోని జామియా మసీద్ కమిటీ సదర్‌గా రెండోసారి ఎండీ షహీ హుస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం షారో కమిటీ షమీహుస్సేన్ నియామకాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో షారో కమిటీ సభ్యులు ఎండీ యాకూబ్ ఆలీ, ఇమాం సాహెబ్, షమీం సాహెబ్, ఎంఏ వాహెద్, భోజా, అహ్మద్‌లు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

**- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవు**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**



కొత్తగూడెం క్రైం, మార్చి 1 – ప్రభాతవార్త: కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని, వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. నిషేధిత గంజాయిని రవాణా చేసే వారిపైన కాదు... గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అన్నారు. పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులతో ఎస్పీ మాట్లాడారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధజతులకు న్యాయం చేకూర్చాలన్నారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్ బ్లూకోల్ట్స్, వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి, పీడీఎస్ బియ్యం, అక్రమ రవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి, ఇతర మత్తు పదార్ధాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్‌స్పాట్స్‌ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసులో ప్రస్తుతం పోలీస్‌శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకొని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరితగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి బాధితులు వెంటనే సనపందించి ఫిర్యాదు చేసినప్పుడు సైబర్ నేరగాళ్ల ఖాతాల్లో ఉన్న నగదును ఫుట్ ఆన్ హోల్డ్‌లో ఉంచడమైందని అన్నారు. ఆ నగదును కోర్టు ద్వారా కొన్ని మార్గనిర్దేశాలతో బాధితులకు అంద జేయడం జరుగుతుందని అన్నారు. ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి బ్లాక్ స్పాట్స్, వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమ న్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధులు నిర్వహణలో ప్రతిభ కనపర్చిన అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అంద జేశారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్‌సింగ్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు,



# నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహావచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# ఈ నెల 3 నుండి ఇమ్యూనేషన్ డే

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :



ఈ నెల 3వ తేదీన నేషనల్ ఇమ్యూనైజేషన్ డే సందర్భంగా మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నారులు నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించడం తప్పనిసరి అని, అందుకు మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలలోని 05లోపు చిన్నారులు అందరికి 100 శాతం పల్స్‌పోలియో చుక్కలు వేయాలని, అందుకు వైద్యసిబ్బంది తప్పనిసరిగా ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, అలాగే ఏదైనా కారణం చేత పల్స్ పోలియో చుక్కలు వేయని మిగిలిన చిన్నారులకు 4,5 తేదీలలో ఇంటింటికి తిరిగి వ్యాక్సినేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వాలంటీర్లు, మారుమూల గ్రామాలలో, కొండ ప్రాంతాలలో గిరిజన మత్స్యకార ప్రాంతాలలోని అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా చుక్కలు మందు అందేలా చూడాలని, ఆ రోజు ఎవరైనా ప్రయాణంలో కానీ, తీర్థయాత్రలో ఉన్నా కూడా ప్రతి బస్టాండ్, రైల్వేస్టేషన్, ఆలయాల దగ్గర కూడా పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నందున ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి భవిష్యత్తులో పోలియో వ్యాధి నుండి రక్షించుకోవాలని ఆయన అన్నారు.

# అభివృద్ధిని ఉరకలు వేయిద్దాం..

**- ఐదేళ్లలో పక్కా రహదారుల నిర్మాణాలే లక్ష్యం**

**- రూ.2.55 కోట్ల నిధులతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**




లక్ష్మీదేవిపల్లి, మార్చి 1 – ప్రభాతవార్త: నియోజకవర్గంలో అభివృద్ధిని ఉరకలు వేయిద్దామని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతీ సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని కారుకొండ రామవరం నుంచి మదార్‌తండా వరకు రూ.79 లక్షల గిరిజనాభివృద్ధి శాఖ ఎస్‌టీఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శంకుస్థాపన సభలో కూనంనేని మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచిన మూడు నెలల్లోనే అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలపై దృష్టి సారించామని, వివిధ నిధులతో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల రోడ్ల నిర్మాణ పనులు వేగవంతం జరుగుతున్నాయని అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్, గిరిజనాభివృద్ధి శాఖల రూ.2.55 కోట్ల నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిరానమణాలు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ఐదేళ్లలో నియోజకవర్గంలో అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారులు, లింకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయించి రహదారులు సమస్య లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు రూ. కోటి నిధులతో నీటి పథకాల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో ఈ పథకాలను అనుమతి లభిస్తుందని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి విషయం లో కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని, తమ ప్రతిపాదనలకు సీఎం, సంబంధిత శాఖల మంత్రులు వేగవంతంగా స్పందించి ఆమోదం తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్ పాషా, తహసీల్దార్ రామకృష్ణ ప్రసాద్, సీడీపీవో కనకదుర్గ, ఆర్‌అండ్‌బీ డీఈ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ డీఈ రామకృష్ణ, ఏఈలు శివలాల్, శ్రీకాంత్, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాధిక, ఎంపీటీసీ స్వాతి, మాజీ సర్పంచ్ శారద, రైతు సహకార సమితి సంఘం వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, ఏనుగులు అర్జున్‌రావు, గుంటి జగన్‌మోహన్‌రావు, కరీష రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.





# హిందీ పండిట్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి1 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలు నందు హిందీ పండిట్ తాత్కాలిక పోస్టు కొరకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు డీజీఎం(పర్సనల్), స్కూల్ కరస్పాండెంట్ ఎస్.రమేష్ తెలిపారు. హిందీ పండిట్ పోస్టు కొరకు 20మంది ధరఖాస్తు చేసుకోగా 7గురు ఇంటర్వ్యూలకు హాజరయ్యారన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 29న సింగరేణి హైస్కూల్‌లో మేల్ అటెండర్ కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించామని, ఇందుకు 10మంది ధరఖాస్తు చేసుకోగా 5గురు ఇంటర్వ్యూకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఈ.జి.స్వరూపారాణి, హిందీ పండిట్ ఉపాధ్యాయులు పి.శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు హసీనాబేగం, కళ్యాణి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# సంఘం నుంచి సస్పెండ్ అయిన వారు లెటర్‌హెడ్‌ను ఎలా వాడుకుంటారు

**సంఘం వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడిన వారిని తొలగించాం**

**మా లెటర్ హెడ్ అండ్ లోగోని ఉపయోగించుకున్నవారిపై క్రమశిక్షణ న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం**

**సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎండి హకీమ్**



**కార్పొరేషన్, మార్చి01, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘానికి చెందిన లెటర్‌హెడ్‌ను వారి ఇష్టారాజ్యంగా జిల్లా అధ్యక్షుల పేరును మార్చి సంఘం, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన బోయినపల్లి రామారావును సంఘం అధ్యక్షులు సర్దార్ మంజిద్‌సింగ్ ఆదేశాలతో ఇటీవల తొలగించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎండీ హకీమ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సంఘం భవనంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘ వ్యతిరేక కార్యాకలపాలకు ఉపక్రమించడంతో బోయినపల్లి రామారావును జనవరి 8న తమ సంఘం లెటర్ హెడ్‌ను వారికి అనుకూలంగా మార్చుకొని ఉమ్మడి ఖమ్మంజిల్లా అధ్యక్షులైన నా పేరు లేకుండా వారి ఇంచార్జి అధ్యక్షుల పేరును ఏర్పాటు చేసుకొని సంఘ క్రమశిక్షణను ఉల్లంఘించారని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయమునకు వెళ్ళి సంఘం పేరుతో పైరవిలకు ఒడిగట్టడంతో రాష్ట్ర అధ్యక్షుల సూచన మేరకు తాను సంజాయిషీ నోటీసును పంపించాలని సదరు రామారావు ఆ నోటిసును తీసుకోకపోవడంతో మేము పంపించిన నోటిసు తీసుకోకపోవడంతో నేను పంపిన నోటీసు తిరిగి వెనక్కి రావడంతో రిటైర్డ్ సీనియర్ డ్రైవర్స్‌తో కమిటి వేసి వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలతో విధుల నుండి రామారావును సస్పెండ్ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. కమిటి నుండి వైదొలగిన వారు తమ సంఘం లోగో లెటర్‌హెడ్‌ను ఎలా వాడుకుంటారని ఆయన ప్రశ్నించారు. తమ లెటర్ హెడ్‌లతో సంఘం పేరు ప్రతిష్టలను బదనాం చేస్తున్నారని వారిపై రాష్ట్ర అధ్యక్షుల వారి ఆదేశాల మేరకు క్రమశిక్షణ చర్యలు, న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.పంతులు ముఖ్య సలహాదారులు నయీమ్, ఎమ్.బాబురావు, గౌలిరాజు, రాములు, జి.విద్యాసాగర్, జిల్లా కోశాధికారి, సయ్యద్ యాకుబ్, ఉపాధ్యక్షులురఫీ, ఎస్.కె.జానిమియా, అబ్దుల్ పాషా, టౌన్ అధ్యక్షులు పేరుబత్తిని అబ్బురాములు, టౌన్ కోశాధికారి తదితరులు పాల్గొన్నారని ప్రధాన కార్యదర్శి ఎండి అబ్దుల్ హకీమ్ తెలిపారు.





## అక్షయ క్లాత్ మార్ట్‌ను ప్రారంభించిన దయాకర్‌రెడ్డి

**ఖమ్మం, మార్చి1, ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలోని కస్బాబజార్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ క్లాత్ మార్ట్‌ను రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వస్త్రాల అమ్మకాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఖమ్మం డిప్యూటి మేయర్ షేక్ పాతిమా జోహారా, కార్పొరేటర్ కమర్తపు మురళితో కలిసి మాట్లాడారు. ఆధునిక హంగులతో ఏరా ౖటైన ఈ క్లాత్ మార్ట్ అనతి కాలంలోనే విశేష జనాదరణ పొందాలని ఆకాంక్షించారు. కాలానికి అనుగుణంగా కొత్త డిజైన్లు ఉండాలని, ధరలు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండాలని మార్ట్ నిర్వాహకులకు దయాకర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో క్లాత్ మార్ట్ నిర్వాహకులు ఉదయన్, సూర్య,చందు తదితరులు పాల్గొన్నారు.

## పంపు పన్ను బకాయిలపై 90శాతం రాయితీ



**ఖమ్మం కార్పొరేషన్, మార్చి1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపు పన్నుల్లో 2023కు గాను బకాయిలపై 90శాతం రాయితీని కల్పించింది. ఈ సందర్భంగా 51వ డివిజన్‌లో ఇంటి పన్నుల వసూళ్ల కేంద్రాన్ని అభయాంజనేయస్వామి గుడి, బుర్హాన్‌పురం ఏరియాలో స్థానిక కార్పొరేటర్ శీలం శెట్టి రమావీరభద్రం ప్రారంభించారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమీషనర్ సంపత్‌కుమార్, రెవిన్యూఆఫీసర్ జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమీషనర్ మాట్లాడుతూ స్థానికంగా ఇంటి పన్నుల చెల్లింపులో ఏదైనా సమస్య ఉంటే ప్రత్యేక కేంద్రం వద్ద అధికారులను సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని కోరారు.

## సిఎంని విమర్శించే స్థాయి కెటిఆర్‌కు ఎక్కడిది...?

**జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేత వడ్డెబోయిన**

**కార్పొరేషన్, మార్చి01, ప్రభాతవార్త:** రాజకీయాల్లో ఓనమాలు దిద్దుకున్న కల్వకుంట్ల రామారావుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి ఎక్కడిదినద జిల్లా కాంగ్రెస్‌సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నర్సింహారావు ప్రశ్నించారు. ఒక మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఘోరంగా విఫలమైన కెటిఆర్‌ను సక్సెస్‌ఫుల్ సిఎం రేవంత్‌రెడ్డిని విమర్శించడం అంటే ఆకాశంపై ఉమ్మివేయడం లాంటిదేనని విమర్శించారు. మీరు పదేళ్లలో చేసిన అక్రమాలకు, కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటే నిదర్శనమని దుయ్యబట్టారు. మీ పాపాలబండారం మోయలేకే మేడిగడ్డ ప్రాజెక్టు పర్యటనకు వెళ్లుతున్న మీ వాహనం టైర్ పగిలిందని అపహాస్యం చేశారు. మరోసారి ముఖ్యమంత్రిపై పేలాపనలు పెలితే తగిన గుణపాఠం తప్పదని వడ్డెబోయిన హెచ్చరించారు.



## రేషన్‌షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్‌వో పీ.రుక్మిణీదేవి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపు దుకాణాలలో బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేయడంతో రేషన్ డీలర్‌లు ఏ మేరకు బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారన్న విషయంపై శుక్రవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా సివిల్‌సప్లై అధికారిణి పీ.రుక్మిణీదేవి ఎఫ్‌పీ రేషన్‌షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని ప్రతి రేషన్‌డీలర్‌లు శుక్రవారం నుండి రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. పేదలకు అందాల్సిన రేషన్‌బియ్యాన్ని సక్రమంగా అందించాలని ఆదేశించారు. ఆమె వెంట పలువురు అధికారులు ఉన్నారు.

## నగరపాలక సంస్థకు పేజల్ సర్వేక్షన్‌లో అవార్డు

**కార్పొరేషన్, మార్చి1, ప్రభాతవార్త:-** ఖమ్మం నగరపాలక సంస్థకు పేజల్ సర్వేక్షన్‌లో అవార్డు దక్కింది. రాష్ట్ర వ్యాప్తంగా అమృత పట్టణాల పరిశీలనలో 4 నగరాలకు అవార్డు దక్కగా అందులో ఖమ్మానికి స్థానం లభించింది. నగరంలోని జనాభా ఆధారంగా చేసుకొని ప్రజలకు అందుతున్న మంచినీరు వ్యర్థ జలాల పునః నియోగంపై నిర్వహించిన సర్వేలో ఖమ్మం నగర పాలక సంస్థకు అవార్డు లభించింది.

**మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు:**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 30వేల మంచినీటి పంపు కనెక్షన్‌లు ఉండగా మిషన్ భగీరథ పథకం ద్వారా 45వేల కనెక్షన్‌లు ఇవ్వడం జరిగింది. వాటిలో 30వేల పంపులకు మీటర్లు ఏర్పాటు చేశారు. మంచినీరు రోజువిడిచి రోజు సరఫరా చేస్తున్నప్పటికి పరిశుభ్రమైన నీటిని రోజు 2 గంటల పాటు అందించడంతో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవడం లేదు.

మార్చి5:- రాష్ట్రంలో జాతియస్థాయిలో నీటి అవార్డు ఖమ్మంనగర పాలక సంస్థతో పాటు కరీంనగర్, వరంగల్, గ్రేటర్ హైదాబాద్‌లకు దక్కింది. ఈ అవార్డును మార్చి5న న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అందించనున్నారు.

**లీకేజిలకు మరమ్మతులు:-**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో కొత్తగా పైప్‌లైన్‌లు వేసిన నేపథ్యంలో అనేక ప్రాంతాల్లో లీకేజిలు లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూస్తున్నారు. ఎక్కడైనా పైప్‌లైన్ లీకైన సమాచారంతో తక్షణమే వాటిని రిపేరు చేసి నీటి సరఫరా చేయడం జరుగుతుంది.



**దోహదపడిన అంశాలు:-**

ఇంటింటికి మంచినీటి కనెక్షన్ నీటిని శుద్ధిచేయడం సరఫరా చేయడంతో ఎటువంటి ఆలసత్వం లేకుండా చూడటం నాణ్యత వంటి అంశాలపై అభిప్రాయం సెప్టిక్ ట్యాంక్‌లు శుభ్రత మురుగునీటి శుద్ధిచర్యలు వంటి అంశాలు పరిగణలోకి తీసుకోగా ఎక్కడ నీరు లీకేజి అయిన త్వరగా పరిష్కరించినగర పాలకంలో ప్రజలందరికి పరిశుభ్రమైన నీటిని అందించడం లాంటి అంశాలు దోహదపడ్డాయి.

**అవార్డులు రావడం సంతోషం:-**

ఖమ్మం నగర పాలక సంస్థకు పేజల్ సర్వేక్షన్ అవార్డు రావడం కష్టానికి ఫలితం దక్కిందని నగర మేయర్ పునకొల్లు నీరజ, కమీషనర్ ఆదర్శ సురభి తెలిపారు. ఈ అవార్డు రావడం సంతోషదాయకమైన విషయమని వారు అన్నారు.




# ఏజెన్సీ డీఎస్సీని ప్రకటించాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు**

**ఏఎస్పీ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి1 :*

ఏజెన్సీ డీఎస్సీని ప్రకటించాలని కోరుతూ ఏఎస్పీ జిల్లా అధ్యక్షులు వీసీ దొర ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో 2012 సంవత్సరం వరకే ఏజెన్సీ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టారని, ఎటువంటి ఉద్యోగ ప్రకటనలు లేక ఏజెన్సీలో ఆదివాసీ నిరుద్యోగులు వివరీతంగా



పెరిగిపోయారని, నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. తొలుత ఎమ్మెల్యే పాయంకు పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాయకులు వాగబోయిన శ్రీను, పూనెం రమణబాబు, రాజేష్, సోలం వెంకటరమణ, పూనెం వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన తహశీల్దార్ నాగప్రసాద్

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి1 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో కరకగూడెం తహశీల్దార్ నాగప్రసాద్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా కరకగూడెం తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన నాగప్రసాద్ మర్యాదపూర్వకరంగా ఎమ్మెల్యే పాయంను కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసైన్డ్‌మెంట్ భూముల క్రయవిక్రయాలు చెల్లవు

**- మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి1 :*



మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ అసైన్డ్‌మెంట్ భూముల క్రయవిక్రయాలు చెల్లవని మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 01లోని ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉన్నట్లు తెలిసిందన్నారు. సర్వేయర్ నివేదిక ఆధారంగా అట్టి భూమి ప్రభుత్వ భూమిగా తేలిందన్నారు. మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ అసైన్డ్‌మెంట్ భూముల్లో క్రయవిక్రయాలు చెల్లవని, ఈ భూముల కొనుగోలు కూడా నేరమేనని ప్రజలు గమనించాలని ఆయన తెలిపారు.

## ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి

**-సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ ప్రజాపంథ పిలుపు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మూడు ప్రజాసంఘాలు కలిసి సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథగా ఏర్పడి ఈ నెల 3వ తేదీన ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభకు భారీగా కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని ఆ పార్టీ మండల కార్యదర్శి సాయన్న, సీనియర్ నాయకుడు వీరభద్రం పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలంలో బైక్‌లపై ప్రచారం నిర్వహిస్తూ ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని, మూడు పార్టీల ఐక్యత సభను విజయవంతం చేయాలని కార్మికులకు, కర్షకులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ముద్దరాజు, మారయ్య, సునీత, సీతారాములు, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

*అశ్వాపురం,మార్చి01,ప్రభాతవార్త.*



యేండ్లతరబడి నివసిస్తున్న మాకు పక్కా ఇండ్లు లేవని,తాము నివసిస్తున్న ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో ఎస్టీకాలనీ వాసులు మణుగూరు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు.అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## వైకుంఠధామంలో మామిడిమొక్కలు నాటించిన సొసైటీ డైరెక్టర్

*అశ్వాపురం,మార్చి01,ప్రభాతవార్త.*



నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం డైరెక్టర్ బొక్క సాంబశివరెడ్డి శుక్రవారం కడియం నుండి 45మామిడి మొక్కలను తెప్పించి రామచంద్రాపురం వైకుంఠధామంలో స్వయంగా నాటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు ఎదిగేంతవరకు వాటరింగ్ రక్షణకు కావాల్సిన ఫెన్సింగ్ ఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాకా అశోక్ మిట్టకంటి శ్రీనివాసరెడ్డి పొడియం బలరాం తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం హర్షణీయం

**-జడ్పీటీసీ ఇర్ప శాంత**

*చర్ల, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 83 రోజులలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 11,062 పోస్టులను భర్తీ చేయడం హర్షించదగిన విషం అని చర్ల మండల జడ్పీటీసీ ఇర్ప శాంత అన్నారు. నిజంగానే సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజాపాలనకు, ప్రజాప్రభుత్వంకు నిదర్శనమని పేర్కొన్నారు. పదేళ్ళు పాలించిన ఎన్నికల ముందు 5089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ వేసి హడావిడి చేసిన అసమర్థ సీఎం కేసిఆర్ అని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీలు ఎన్ని ఎత్తులు వేసినా యావత్తు తెలంగాణ సమాజం ప్రజాప్రభుత్వంకు, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి అత్యధిక పార్లమెంట్ సీట్లను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె ప్రజలను కోరారు.

## బడి పిల్లలే బడి పంతుళ్లు అయిన వేళ

*తరిగొప్పుల, ఫిబ్రవరి29 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కని బోధన చేశారు. డీఈఓగా లావుడ్య రాజేష్‌నాయక్, ప్రధానోపాధ్యాయురాలుగా కర్ణకంటి వైష్ణవి, ఉపాధ్యాయులుగా హర్ష, మోసెస్, సతీష్, శిరీష, అంజలి, వైష్ణవి, హారిక, పవన్, రిషిత వ్యవహరించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.రామ్‌చందర్, డాక్టర్‌సర్వేపల్లి రాధాకృష్ణన్ గుర్తుచేసి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌర విద్యార్థులు అని చిన్నతనం నుంచే కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు అభినందనలు తెలియచేసి బహుమతులను అందచేశారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒకేసారి 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతి

*కరకగూడెం,ప్రభాతవార్త:*

ఓ యువతి రోజు 12 గంటలు కష్టపడి చదివి ఏకంగా 4 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక అయ్యింది.ఒక వైపు చదువుకోవాలనే పట్టుదల ఉద్యోగం సాధించాలనే తవన,తండ్రి లేకపోయినా,మరో వైపు ఆడపిల్లలకు చదువులు వద్దనే ఆరోపణలకు ఎక్కడా కూడా కుంగి పోలేదు.తల్లిదండ్రుల కలను సాకారం చేయాలనే సంకల్పంతో దానికోసం 4 ఏళ్ల నిర్విరామంగా కష్టపడి ఒకటికాదు,రెండుకాదు ఏకంగా 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించింది. కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించ వచ్చని నిరుపిస్తున్న మలకం రమాదేవి.ప్రభుత్వ కొలువు సాధించాలంటే కృషి పట్టుదల 24 గంటలు అదే ధ్యాసలో చదివితే గాని సాధించలేని పరిస్థితి మనకు నిరంతరం కనిపిస్తుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మలకం వెంకన్న,సరోజిని దంపతుల రెండవ కూతురు రమాదేవి ఒకేసారి 4 ఉద్యోగాలను సాదించింది.పోటి పరీక్షలకు సన్నద్ధమవుతున్న సమయంలో ఆర్థిక ఇబ్బందులను అదిగమించి గిరిజన యువతి ప్రభుత్వ ఉద్యోగం సాదించినట్లు ఆమె'వార్త'కు తెలిపింది. తండ్రిలేక పోయినా మా నమ్మకాన్ని నిజం చేస్తూ ఆమె సాధించిన ఈ విజయాలు మమ్మల్ని గర్వించేలా చేస్తున్నాయని తల్లి సరోజిని తెలిపారు. ఆడపిల్లలకు చదువులు వద్దని చాలామంది మిమర్శించారని వారందరి ముందే శభాష్ అనే విదంగా బాగా చదువుకొని ఒకేసారి 4 ఉద్యోగాల్లో అర్హత సాధించిందని ఆమె అన్నారు .చిన్నప్పటి నుంచే చదుకోవాలనే సంకల్పంతో ఉండటంతో రమాదేవి ప్రభుత్వ కొలువులను సాదించింది. ఆనాడు విమర్శించిన వారే ఇప్పుడు శభాష్ అంటున్నారని హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉద్యోగం కోసం 4 ఏళ్ల శ్రమించానని రమాదేవి తెలిపింది.తాను 1వ తరగతి నుండి డిగ్రి, బిఈడి, ఎమ్మెస్సి, ఎమ్మె,ఎమ్మెడ్ మెత్తం చదువు ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగింది.



చిన్ననాటి నుండి టీచర్ కావాలనే కోరిక ఉండేది,నా టీచర్స్, మా అమ్మ, తమ్ముడు, స్నేహితుల సాకారంతో ఉద్యోగాలు సాదించాను నా కష్టాన్ని దేవుడు ఆలకించాడు దాని ఫలితమే జూనియర్ లెక్చరర్ టీజీటీ,ఇంగ్లీష్,టీజీటీ,మ్యాథ్స్ పీజీటీ, పోస్టులు తనకు వరించాయని,ఆమె సంతోషం వ్యక్తం చేశారు.కృషి పట్టుదల ఉంటే పేదరికం అడ్డుకాదని ఎన్ని సార్లు ఓడిపోయిన ప్రయత్నిస్తూనే ఉండాలి ఏదో ఒకరోజు మన గమ్యాన్ని చేరు కుంటామని రమాదేవి పేర్కొన్నారు..

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి - ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి



కొత్తగూడెం లీగల్, మార్చి 1 - (ప్రభాతవార్త): మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుక్రవారం లక్ష్మీదేవిపల్లిలోని దారా ఫంక్షన్ హ ఆల్‌లో ఘనంగా నిర్వహించారు. స్త్రీ లేనిదే సృష్టి లేదని, చైతన్యవంతురాలు స్త్రీ ధైర్యవంతురాలు స్త్రీ, స్త్రీకి ఉన్న హక్కులు చట్టాలు ఏమిటో తెలుసోకోవాల్సిన బాధ్యత స్త్రీకి ఉందని అన్నారు. ఉమెన్‌లో మాన్ ఉన్నారు, షీలో హీ ఉన్నాడు, రాజుల కాలంలో బ్రిటీష్ కాలంలో రాజ్యాలు గెలవడం స్త్రీని పక్కకు నెట్టారని, షీలా చాలా కష్టపడి ఉన్నత స్థానానికి ఎదగాల అన్నారు. ఈ కార్యక్రమంలో సఖి ఫౌండర్ ప్రెసిడెంట్ నరాల సత్యనారాయణ, న్యాయవాదులు మెండు రాజమల్లు, పాల్గొన్నారు.

## కార్మికులు సంకల్పంతో పనిచేయడం వలన ముందుకు వెలుతున్న కంపెనీ



కామేపల్లి, మార్చి 1 (ప్రభాతవార్త): టీఎస్‌పీఈయు 1535 యూనియన్ 2024వ సంవత్సర డైరీ, వాల్ క్యాలెండర్‌ను ఎస్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ.... ఫీల్డ్ స్థాయిలో కార్మికులు ఒక సంకల్పంతో పనిచేయటం వలన కంపెనీ ముందుకు పోతుందని కార్మికుల కష్టాలను గుర్తించి తప్పకుండా తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 1535 యూనియన్ నాయకులకు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. టీఎస్పీఈయు 1535యూనియన్‌లో ఆర్.శ్రీనివాస్‌రాజు సెంట్రల్ కమిటీ నాయకుల సమక్షంలో నూతనంగా జాయిన్ అవ్వడం జరిగిందని అధ్యక్షులు ముడిక శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎంఏ వజీర్, కార్యదర్శి రాదాకృష్ణ, జన్కో నాయకులు శ్రీధర్, ఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు ముడిక శ్రీనివాస్, కార్యదర్శి బీవీఎస్ మూర్తి, కంపెనీ నాయకులు ఎల్.నాగయ్య, అమీరుద్దీన్, శివరామకృష్ణ, ఎస్ఎస్ రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ నియామకాలు స్థానిక గిరిజన అభ్యర్థులకే కల్పించాలి....

కామేపల్లి, మార్చి 1 (ప్రభాతవార్త): తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ (టీఎస్‌టీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్ కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వ ఇటీవల విడుదల చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ధృవీక



రించిన ఉపాధ్యాయ పోస్టులను ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ద్వారా స్థానిక గిరిజన అభ్యర్థులచే నియామకాలు జరగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో 3పై సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌లో భాగంగా 50శాతం మించి ఈ ప్రాంతంలో రిజర్వేషన్ ఏ విధంగా కల్పిస్తున్నారనే అంశంపై ఇది ఏజెన్సీ ప్రాంతం పూర్తిగా వెనుకబడిన ప్రాంతం ఈ ప్రాంతంలో సరైన సదుపాయాలు లేకపోవడం ముఖ్యంగా విద్యా అనేది అందుబాటులో లేకపోవడం వలన భారత రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్ ప్రకారం ఆ ప్రాంతంలో 100శాతం నియామకాలు, పదోన్నతులు ఆ ప్రాంత స్థానిక గిరిజనులకే కల్పించడం జరుగుతుందని గత రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో దాఖలు చేయడం జరిగింద న్నారు. ఈ అంశంపై గిరిజన సంఘాలు గిరిజన ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు గతంలో ప్రజాప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించడం ఆందోళన చేయడం జరిగిందని అన్నారు.

## సమ్మక్క-సారలమ్మ తల్లుల ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా....

పండితాపురంలో సమ్మక్క-సారక్కలను దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



కామేపల్లి, మార్చి 1 (ప్రభాతవార్త): సమ్మక్క-సారలమ్మ తల్లుల ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క-సారలమ్మ మినీ జాతరను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మొక్కులు చెల్లించారు. గ్రామంలో గత 2రోజుల నుండి జరుగుతున్న జాతరకు వచ్చిన ఆయన మాట్లాడుతూ.... సమ్మక్క-సారలమ్మ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని వెల్లడించారు. ఏ సమస్యలు ఉన్న ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఆలయ నిర్వాహకులు దొడ్డ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు బానోతు నర్సింహానాయక్, చల్లా మల్లయ్య, కొమ్ము నాగేశ్వరరావు, దేవండ్ల రామకృష్ణ, మేకల మల్లికార్జున్‌రావు, బండి ఉపేందర్, మేకల లక్ష్మీనారాయణ, లక్ష్మీ నర్సు, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, మహ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బావ్‌సింగ్ పాల్గొన్నారు.

## పొన్నెకల్లు అంగన్వాడీకి కుర్చీలు వితరణ



కామేపల్లి, మార్చి 1 (ప్రభాతవార్త): కామేపల్లి మండల పొన్నెకల్లు గ్రామంలో అంగన్వాడీ సెంటర్ 2 కు భూక్యా లక్ష్మణ్ నాయక్ అంగన్వాడీ పిల్లలకు కూర్చోవడానికి అవసరమైన కుర్చీలను శుక్రవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.... సేవా రంగంలో ముందుంటూ అంగన్వాడీ సెంటర్ కి కుర్చీలు వితరణ చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపి వారి దాతృత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మీరా, యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లభనేని అశోక్, నూకల శ్రవణ్, ఉపాధ్యాయులు సీతారాం నాయక్, భూక్యా మహేందర్, నూకల రమేష్, చిక్కా వెంకటేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు, పింగళి జ్యోతి, గుగులోతు రూన్సీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి కమలమ్మ మృతి తీరనిలోటు

కామేపల్లి, మార్చి 1 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం పొన్నెకల్లు 2 అంగన్వాడీ హెల్పర్ కొత్తపల్లి కమ్మలమ్మ మృతి తీరని లోటని సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) ప్రాజెక్టు అధ్యక్షురాలు దుగ్గి పాపారాణి శుక్రవారం అన్నారు. కమలమ్మ మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. 34ఏళ్ళుగా కమలమ్మ హెల్పర్‌గా విశిష్ట సేవలు అందించాలని అన్నారు. కాగా కమలమ్మ అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలను ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుండి అందించడం జరిగిందని సీడీపీవో ఎన్.దయామణి తెలిపారు. అందుకు సంబంధించిన చెక్కును ఆమె కుమారుడు కె.నాగయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పి.జ్యోతిలక్ష్మీ, టి.పద్మావతి, కె.వద్మలత కుమారి తదితరులు పాల్గొన్నారు.




## జల్సే ఇస్తేక్బల్ రమజాన్ వాల్‌పోస్టర్స్ ఆవిష్కరణ



ఇల్లందుఅర్బన్,మార్చి, (ప్రభాతవార్త)1: ఈ నెల మార్చి 3న మండలంలోని బొజ్జాయిగూడెం వద్ద ఉన్న ఎస్ఎస్ గార్డెన్స్ నిర్వహించే జల్సే ఇస్తెక్బల్ రమజాన్ కార్యక్రమానికి సంబందించినవాల్‌పోస్టర్స్ ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ముస్లీం మత పెద్దలు మాట్లాడుతూ, జల్సే ఇస్తెక్బల్ రమజాన్ ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రతి ముస్లీంసోదరుడు తెలుసుకోవాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత మదనయం, మత్తు పదార్థాలు, దొంగతనాలు, హత్యలకుపాల్పడుతు వారి బంగారు భవిష్యత్తును పాడుచేసు కుంటున్నారని ఈ క్రమంలో యువతం అమార్గంలో నడవకుండా సన్మార్గంలో నడిచే విధగంగా చూసేందుకుఈ కార్యక్రమం నిర్వహించి ఖురాన్ యొక్క తిలావత్ నమాజ్ రంజాన్ ఉపావాస దీక్షల నుంచి సమాజంలో యువత యొక్క పాత్ర గురించి, తల్లిదండ్రులపట్ల పిల్లలు ఏలా నడుచుకోవాలి తెలియజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మార్చి 3వ తేది మధ్యహన్నం మూడు గంటలకు ప్రారంభం కానున్నదన్నారు. పట్టణం, మండలంలోని ఉన్న యువ ముస్లీం సోదరుల తోపాటు చుట్టు ప్రక్కల ప్రాంతంలో ఉన్న ముస్లీం సోదరులు అందరు హాజరు కావాలని విజ్ఞప్తిచేసారు. ఈ కార్యక్రమం మౌలానా ఇనయతుళ్ళ రషీద్ అధ్యక్షతన నిర్వహించగ ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు మౌలానా పీయం ముజామిల్‌సాహేబ్, మౌలానా రిజ్వాన్ సాహెబ్‌లు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పై సోషల్ ఆడిట్



ఇల్లందు,అర్బన్,మార్చి, (ప్రభాతవార్త)1: మండలం, పట్టణంలోని ప్రైమరీ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహన్న భోజన పథకం అమలు తీరుపై రాష్ట్ర ప్లానింగ్ శాఖ అధ్వర్యంలో సోషల్ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగ ప్రొపేసర్ బి సంపత్‌రావు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాపితంగ 600 పైగా పాఠశాలలను మా టీమ్ ద్వార సోషల్ ఆడిట్‌నిర్వహించినట్లు తెలిపారు. అందులో భాగంగ మండలంలోని రాఘవాపూరం, మసివాగు, పట్టణంలోని స్టేషన్‌బస్తీ ప్రైమరీ పాఠశాలల తోపాటు కోమరారంహైస్కూల్స్ నందు అమలు చేసే మధ్యాహన్న భోజనం పథకం తనిఖీ చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని వివరాలను ఎంఈఓ శ్రీనివాసును అడిగి తెలుసుకున్నారు



## విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### -మండల విద్యాధికారి దేవా నాయక్

### -కాటారం ప్రభుత్వ పాఠశాలలో మాక్ పోలింగ్

కాటారం, మార్చి 1, ప్రభాతవార్త



విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కలిగుతుందని మండల విద్యాధికారి దేవా నాయక్ అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జే.ఉమారాణి అధ్యక్షతన సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలు రజిత మాక్ పోలింగ్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే అభ్యర్థులుగా, పోలింగ్ సిబ్బందిగా, ఓటర్లుగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని మండల విద్యాధికారి దేవానాయక్ పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు జే.ఉమారాణి, సీనియర్ ఉపాధ్యాయులు షకీల్ అహ్మద్ ఖాన్, పద్మజ, రజిత, సుజాత, కవిత, సుధాకర్, పరంసింగ్, దివాకర్, సద్గుణ, సాగర్, ఓఎస్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

### -కాంగ్రెస్‌లో చేరిన పిఏసిఎస్ వైస్ ఛైర్మన్

మల్లూర్‌రావు, మార్చి 1, ప్రభాతవార్త



మల్లూర్‌రావు మండలంలో బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్ తగిలినట్లయింది. తాడిచర్ల పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ మల్కా సూర్యప్రకాష్ రావు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈమేరకు వారికి మంత్రి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. దీంతో కాంగ్రెస్ డైరెక్టర్ల సంఖ్యాబలం పెరిగి ఛైర్మన్‌పై అవిశ్వాసం నెగ్గే అవకాశం లేకపోలేదు.

## వాటర్ ప్యూరిఫైర్ స్పాన్సర్ చేసిన ఐత రాజిరెడ్డి



మల్లూర్‌రావు, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని వల్లెంకుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మంచినీటి సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫైర్‌ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి డోనెట్ చేశారు. కార్యక్రమంలో డిటీఎఫ్ ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు గద్దం ప్రేమ్‌కుమార్, యూత్ అధ్యక్షులు సలాది నవీన్, ఉపసర్పంచ్ వేముల శ్రీశైలం, బిఎల్ఓ లక్ష్మణ్, సాగర్‌తో పాటు నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం భవనానికి భూమిపూజ

ఖానాపురం, మార్చి 1, ప్రభాతవార్త

ఖానాపురం మండల కేంద్రంలో మున్నూరుకాపు కుల సంఘ భవన భూమి పూజా కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్ద జగ్మోహన్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధులతో మున్నూరుకాపు సంఘం కుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు.

## మాదిగ అమరవీరులకు నివాళులు



దమ్మపేట, మార్చి 1 ప్రభాతవార్త:

మండల పరిధిలోని మందలపల్లిలో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం మాదిగ అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు మాట్లాడుతూ మాదిగ జాతి భవిష్యత్ కోసం మీ కుటుంబాన్ని కూడా మరిచి జాతి ఎదుగుదలే మాకు ముఖ్యమని మా కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసిన వీరులకు వందనమని అన్నారు. మీరిచ్చిన స్ఫూర్తితో ధైర్యంతో ముందుకు సాగుతామని ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రాణత్యాగం చేసి అయినా ఎస్సీ వర్గీకరణ సాధించి మీకు ఘనమైన నివాళులు అర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలికపోగు వెంకటేశ్వర్‌రావు, ముసలయ్య, సొరకాయ సీతారాములు, రావూరి వీరయ్య, రాయల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్‌సి సెంటర్లో నగదు చోరీ

అన్నపురెడ్డిపల్లి, మార్చి 01, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎపిజివిబి బ్యాంకు ప్రక్కన సిఎస్‌సి సెంటర్లో శుక్రవారం తెల్లవారు జామునచోరీ జరిగింది. బాధితుడు ఉమా మహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున సుమారు మూడు గంటల ప్రాంతంలో షాపు షట్టర్ తాళాలు పగుల గొట్టి సుమారు 1,30,000 వేల రూపాయలునగదు అపహరణకు గురైనట్లు తెలియజేశాడు. చుట్టు ప్రక్కల దుఖానాలలో ఉన్న సిసి కెమేరాలలో దుండగుడుచోరీకి పాల్పడిన సంఘటన రికార్డయింది. ఈ విషయమై బాధితుడు స్థానిక ఎస్సైకు సమాచారం ఇవ్వగాకొత్తగూడెం ను ఒడి క్లూస్ టీం ను పిలిపించి వేలిముద్రలు సేకరించారు. బాధితుని పిర్యాదుపై దర్యాప్తు చేస్తున్నారు.

## కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త :



కామేపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయం నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరు, బాలికల హాజరు శాతం, మెనూ అమలు, ఉత్తమ ఫలితాల సాధనకు తీసుకుంటున్న చర్యల వివరాలను ఆ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ స్వాతిని అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు కూడా చేశారు. బాలికలకు నాణ్యమైన విద్యను అందించాలని, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని కోరారు. మెనూ పటిష్టంగా



అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, రామ్‌రెడ్డి లక్ష్మీకాంతరెడ్డి, ఎంపీటీసీ రామ్‌రెడ్డి జగన్నాధ్‌రెడ్డి, గింజల నర్సింహారెడ్డి, గుండ్ల రమేష్, వినోద్, ముక్తి సాంబశివరావు, మాలోత్ బావ్‌సింగ్, చింటూ, విద్యాలయం ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పల్స్ పోలియోపై సమీక్ష సమావేశం



అశ్వారావుపేట రూరల్, మార్చి 1 ప్రభాతవార్త:

మార్చి 3వ తేదీన జరుగు పల్స్ పోలియో కార్యక్రమంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఐదేళ్ళ లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు అందేలా చూడాలని అన్నారు. మొత్తం 6090 మంది చిన్నారులు ఉండగా 100శాతం పోలియో చుక్కలు అందజేలా చర్యలు చేపట్టాలన్నారు. మూడు రోజుల పాటు మండలంలో ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. మొదటి రోజు బూత్ లెవల్‌లో పోలియో చుక్కలు వేయగా 2,3 రోజుల్లో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయనున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, వైద్యులు రాందాస్, మధులిక, సిడిపిఓ రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులుగా బండారి మహేష్



అశ్వారావుపేట రూరల్, మార్చి 1 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులుగా బండారి మహేష్ నియామకం కాబడ్డారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా మహేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బూసి పాండురంగ, ఆలా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ ద్వారా మంచినీటి సరఫరా




అశ్వారావుపేట రూరల్, మార్చి 1 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మేజర్ పంచాయతీలోని చిన్నంశెట్టి బజార్ వాసులకు శుక్రవారం వాటర్ ట్యాంక్ ద్వారా మంచినీటి సరఫరా అందించారు. ఆ ప్రాంతంలోని బురద నీరు వస్తున్న నేపధ్యంలో చిన్నంశెట్టి బజార్‌లో మంచినీటికి అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో స్థానికులు ఇబ్బందులు పడకుండా పంచాయతీ ఇఓ ప్రసాద్ ప్రత్యామ్నాయ వాటర్ ట్యాంక్ ద్వారా మిషన్ భగీరథ నీటిని ఆ ప్రాంత వాసులకు సరఫరా చేశారు.

# లబ్ధిదారులు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



## 52 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చే చెక్కుల పంపిణీ

*కారేపల్లి, మార్చి 1, (ప్రభాతవార్త) :*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న కళ్యాణలక్ష్మి షాది ముబారక్ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కోరారు సింగరేణి మండలం అప్పాయి గూడెం రైతు వేదిక వద్ద శుక్రవారం 52 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది



ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఈ చిరు కానుకను స్వీకరించి మీ ఆర్థిక అవసరాలను తీర్చు కోవాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు ఆర్థిక అభివృద్ధి జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయి అని తెలిపారు రానున్న రోజుల్లో మరెన్నో ప్రోత్సహాలతో కాంగ్రెస్ ప్రభుత్వం మీ ముందుకు వేస్తుంది అని రేపు జరగబోయే లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనీ కేంద్రంలో అధికారంలోకి తీసుకొచ్చేందుకు మీ అందరి మద్దతు కావాలని కాంగ్రెస్ పార్టీనీ ఆశీర్వదించాలని కోరారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంపత్ కుమార్ ఎంపీడీవో జి సురేందర్ ఎంపీపీ మాలోత్ శకుంతల జడ్పిటిసి వాంకుడోత్ జగన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ఎంపీటీసీ ఈశ్వరి నందరాజు మాజీ ఎంపీపీ దేవుల నాయక్ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ టోనీ సొసైటీ డైరెక్టర్ హీరాలాల్ గుగులోతు భీముడు తదితరులు పాల్గొన్నారు.

# సిసి పనులకు శంకుస్థాపన చేసిన వైరా ఎమ్మెల్యే

*కారేపల్లి,మార్చి 1,, (ప్రభాతవార్త) :*
సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా విశ్వనాథ పల్లి గ్రామాల్లో సిసి రహదారి పనులకు శుక్రవారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు అన్ని గ్రామాలకు సీసీ రోడ్ల ఏర్పాటుతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతిస్తున్నామన్నారు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు





చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్ పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ బద్రు నాయక్ మండల ఎస్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్ నాయక్ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు సొసైటీ డైరెక్టర్ హీరాలాల్ గుగులోతు భీముడు తదితరులు పాల్గొన్నారు.

## రామారావును పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

*కొణిజర్ల,మార్చి01,(ప్రభాతవార్త):*
మండల కేంద్రంలో గురువారం హత్యాయత్నానికి గురై ఖమ్మం కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావును వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ శుక్రవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సహాయం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ప్రజా నాయకుడిగా పేరొందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడైన సూరంపల్లిపై హత్యాయత్నం జరగడం అత్యంత బాధాకరమని, దాడికి సంబంధించిన దోషులను ఎంతటి వారినైనా వదిలేది లేదని, ప్రజాస్వామ్య దేశంలో ఉన్న ప్రతిఒక్కరూ ఒకరి ఎడల ఒకరు విద్వేషాలు మాని సోదరభావంతో కలిసిమెలిసి ప్రేమ శాంతి మార్గంలో నడవాలని హితవు



పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కొణిజర్ల మండల ఎంపిపి గోసు మధు, కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్రే నారాయణరావు, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, చెరుకూరి కిరణ్ తదితరులు ఉన్నారు.

# మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా జరపాలి...

*కారేపల్లి, మార్చి 1, (ప్రభాతవార్త) :*
పురాతన దేవాలయమైన కోటిలింగాల శివాలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి పంచాయితీలో గల పురాతన కోటిలింగాలలోని శివాలయంలో నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ నెలలో మహాశివరాత్రి సందర్భంగా కోటి లింగాల శివాలయలంలో జరిగే శివపార్వ తుల కళ్యాణోత్సవం ఏర్పాట్లను పరిశీలించారు. సింగరేణి అధికారులతో పాటు విద్యుత్ శాఖ ఏఈ విజయ్‌కుమార్, తహశీల్దార్ సంపత్‌కుమార్ , ఎంపీడీవో జి సురేందర్‌తో భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. స్వామివారిని దర్శించు కునేందుకు వచ్చే భక్తులకు స్నానాలు చేసేందుకు బోరు ద్వారా ప్రత్యేక ఏర్పాటు చేసి నీటి సౌక ర్యం కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, దేవాలయ చైర్మన్ సిహెచ్ కృష్ణయ్య, దేవాలయ మాజీ అధ్యక్షులు అలెం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు



పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, బానోతు రామమూర్తి, సురేందర్, మానియార్, ధారావత్ భద్రునాయక్, గుగులోతు భీముడు, బోడ సెట్రామ్, ధారావత్ వినోద్ నాయక్, ఆలయ పూజారి గంధం విజయ్ కుమార్, ఎస్సై ఎన్ రాజారాం పాల్గొన్నారు.




## లీఫ్‌డేన నలుగురు జననం

*వైరా,మార్చి01,(ప్రభాతవార్త):*



లీఫ్‌డే అయిన గురువారం నాడు వైరా పట్టణంలో ఒకే హాస్పిటల్‌లో నలుగురు చిన్నారులు జన్మించారు. వైరాలోని కాపా మురళీకృష్ణ హాస్పిటల్‌లో నాలుగు ప్రసవాలు జరిగాయి. అందులో ఇద్దరు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన పిల్లి పూజిత, శ్రీనివాస్ దంపతులకు మగబిడ్డ తల్లాడ మండలం గోపాలపేటకు చెందిన గుండ్ల రమాదేవి,రాఘవ దంపతులకు ఆడపిల్ల, వైరా మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన బల్లి శిరీష, సాయిబాబా దంపతులకు మగ బిడ్డ, కొణిజర్ల మండలం జంపాలనగర్‌కు చెందిన లావుడ్యా శ్రావణి, రామదాసు దంపతులకు ఆడపిల్ల లీఫ్‌డే రోజున జన్మించారు. అంటే 2028 ఫిబ్రవరి 29న జన్మదిన వేడుకలు జరుపుకోనున్నారు.

## ఖమ్మం మిర్చి మార్కెట్‌లో ధరలు తగ్గుదలపై చర్య తీసుకోవాలి

*వైరా,మార్చి01,(ప్రభాతవార్త):*



ఖమ్మం మిర్చి మార్కెట్‌లో ధరలు తగ్గుదలపై కఠినచర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం మిర్చి మార్కెట్‌లో జెండా పాట తక్కువ ఉండటమే కాకుండా జెండా పాట ధరకు కొనుగోలుకు మధ్య ఐదు, ఆరు వేల రూపాయలు వ్యత్యాసం ఉందని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జిల్లా కలెక్టర్, వ్యవసాయ మంత్రి మార్కెట్ సందర్శించి అధికారులు, వ్యాపారులకు సూచనలు చేసిన పరిస్థితుల్లో మార్పు రావడం లేదని, మార్కెట్‌లో ధరలు తగ్గుదలకు కారణమైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, తెగుళ్ళు వలన తీవ్రంగా నష్టపోయిన రైతులను మరింతగా ధరలు దగ్గదల చేసి నాశనం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు

*కామేపల్లి, మార్చి 1 (ప్రభాతవార్త) :*
కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు పొందినవారు బాధ్యతతో పనిచేసి



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.టీపీసీసీ ఆదివాసి రాష్ట్ర కమిటీ జాయింట్ కోఆర్డినేటర్ గా గరిడేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత బట్టు రాంజీ ని నియమిస్తూ ఆ కమిటీ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు.అట్టి ఉత్తర్వు కాఫీని శాసన సభ్యులు కోరం రాంజీకి అందజేశారు.రామ్‌జీనాయర్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు పల్లా మల్లయ్య, బోడ రాజేష్‌నాయక్, మాజీ సర్పంచ్ రాంజీ నాయక్, దొడ్డ వేణు, బట్టు నానునాయక్, కాల సుశీల్‌కుమార్ జైన్,కాల మనోజ్‌కుమార్ జైన్, చిలుములు సర్వయ్య తదితరులు పాల్గొని రాంజీ నాయక్‌ను అభినందించారు.

### కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌ల కుదింపు

# ఆలోచన తక్షణమే విరమించుకోవాలి

పెనుబల్లి రూరల్, మార్చి 01, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌ల కుదింపు ఆలోచన తక్షణమే విరమించుకోవాలని సీఐటియూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు తెలిపారు. లంకపల్లి ఏరియా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు గుడిమెట్ల బాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిశీలన చేసి పరిష్కారం చేయాలని, భారత దేశ చరిత్రలో రైతులు సాగిస్తున్న పోరాటం 17 రోజులకు చేరుకుందని, రైతులు పండించిన అన్ని పంటలకు సి ప్లస్ 50 శాతం పంటల సేకరణ



తీసుకురావాలని, రైతులకు ఋణ విముక్తి కల్పించాలని, రైతులకు ఋణమాఫీ, భీమా సౌకర్యం కల్పించాలని, రైతులు సాగిస్తున్న పోరాటంలో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్‌కె. రాజి, టి. హరి, నాగేశ్వరరావు, గుంట్రు వెంకటేశ్వరరావు, టి. శేషగిరి, మరకాల ఆనందరావు, తడికమళ్ళ చిరంజీవి, మిట్టపల్లి నాగమణి, పోతిని కొర్రయా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతిలో వెతవెతలు

**- ఎస్సీ, బీసి, వసతి గృహాలకు అందాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలి**

కల్లూరు, మార్చి 01, ప్రభాతవార్త

సంక్షేమ వసతి గృహాలకు గత పది నెలల నుంచి ప్రభుత్వం నుంచి అందాల్సిన బకాయిలు అందనందును విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సంక్షేమ అధికారులు అప్పుల బకాయిల్లో పడినట్లు తెలిసింది. కల్లూరు మండలం చిన్నకోరుకొండి బిసి, కల్లూరు ఎన్ఎస్‌పిలో ఉన్న బిసి కల్లూరులో ఉన్న ఎస్సీ వసతి గృహాలలో మొత్తం సుమారుగా 300 మంది పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వసతి గృహాలలో ప్రతి నెలా మెనూ ఛార్జీలకు సంబంధించిన కాస్మోట్ ఛార్జీలకు సంబంధించిన వసతి గృహాలు నిర్వహణకు సంబంధించిన నగదు అందనందున గత పది నెలల నుంచి బకాయిల భారంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. గత ప్రభుత్వం అందించాల్సిన బకాయిలు కూడా అందించకపోగా అప్పులో పడినట్లు సంక్షేమ అధికారులు వివరిస్తున్నారు. ప్రతి నెలా విద్యార్థులను బట్టి సుమారుగా రూ. 50 వేలు ఖర్చవుతుందని ప్రభుత్వం ఇచ్చిన ఇవ్వకపోయినా



అప్పు తెచ్చి విద్యార్థులకు అందించాల్సిన నిత్యావసరాలు అయిన కాస్మోటిక్ ఛార్జీలు, మెనూ ఛార్జీలు అప్పో సప్పో చేసి నిర్వహించాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. ఈ విషయమై వారు ఎవరికీ చెప్పుకోలేక సమస్యను అంతర్గతంగా ఉంచుతున్నారు. అప్పులు తెచ్చి నిర్వహించాల్సిన వస్తుందని అప్పులు కూడా సంక్షేమ అధికారులకు ఇవ్వటం లేదని పైగా ఆర్థిక సంవత్సరం చివరి కావున అవి వస్తాయో రావో అని అప్పులు ఇచ్చే వారు కూడా వెనుకాడుతున్నారని వారు పేర్కొంటున్నారు. వారి వేతనం నుంచి ఇప్పుడు వరకు కడుతున్నారని వారు తెలుపుతున్నారు. రావాల్సిన బకాయిలు రానందున మెనూ ఛార్జీలు అందనందున కాస్మోటిక ఛార్జీలు నేటికీ రానందున మెనూ కూడా పాటించడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని నెలలుగా రావాల్సిన బకాయిలు రానందున బకాయిలు భారంతో అనేక బాధలు అనుభవిస్తున్నామని ఇబ్బందులు పడుతున్నామని వారు పేర్కొంటున్నారు. అప్పుల భారంతో జేబులకు చిల్లులు పడుతున్నాయని, కుటుంబాలు బకాయిల భారంతో నానా తంటాలు పడాల్సి వస్తుందని సంక్షేమ అధికారులు తెలుపుతున్నారు. ఎస్సీ, బీసి, వసతి గృహాలకు అందాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థుల సంఘాలు, సంక్షేమ అధికారులు ప్రభుత్వా ఉన్నతాధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## దళిత మహిళ కావడం వల్లే రాద్ధాంతం చేసారు: హెచ్‌ఎం ఆవేదన

తల్లాడ, మార్చి 01, ప్రభాతవార్త

దళిత ఉపాధ్యాయ మహిళ కావడంతో పది నిమిషాలు పాఠశాలకు ఆలస్యంగా వెళ్ళినందుకు అంత రాద్ధాంతం చేస్తారా అని అన్నారుగూడెం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జి. సరోజిని వాపోయారు. శుక్రవారం పాఠశాలలో ఆమెకు మద్దతుగా కొందరు సమావేశమై సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు అన్నారుగూడెం గ్రామం అంటే దేవతలా పూజిస్తానని, తనకు శుభకార్యం ఉండటం వలన సెలవు పెట్టేందుకు ఆలస్యంగా వస్తే అరగంట పాటు గేటు వేసి, లోనికి వెళ్ళనీయలేదని, తాను





దళిత మహిళ అనే కారణంతోనే ఈ సంఘటనకు పాల్పడ్డారని, తనకు జిల్లా అధికారులు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు కూడా ప్రధానోపాధ్యాయురాలు ఎప్పుడు సమయపాలన పాటిస్తారని కావాలనే కొందరు రాద్ధాంతం చేశారని అన్నారు.

## కుర్నవల్లి మిల్లు నిర్మాణంలో అపశృతి కార్మికుడికి తీవ్రగాయాలు

తల్లాడ, మార్చి 01, ప్రభాతవార్త

కుర్నవల్లి సహకార సంఘ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రైస్ మిల్లు నిర్మాణంలో అపశృతి చోటుచేసుకుంది. పాలకవర్గం ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల్లో భాగంగా భద్రతా నియమాలు పాటించకపోవడంతో కార్మికుడు క్రింద పడి తీవ్ర గాయం కాగా 108లో ఖమ్మం తరలించారు. మిల్లు నిర్మాణం మొదటి నుంచి కూడా అపశృతులు ఎక్కువవుతున్నాయి. ప్రస్తుతం కార్మికుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. కార్మికుడు హైద్రాబాద్‌కు చెందిన వాడిగా తెలిసింది.




## అభాసుపాలవుతున్న హరితహారం మొక్కలు

కల్లూరు, మార్చి 01, ప్రభాతవార్త



కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో హరితహారం మొక్కలు ఎండిపోయి అభాసుపాలయింది. నర్సరీలలో పెంచి నాటేందుకు తీసుకొచ్చి ఆ విధంగా నాటకుండా చాటుమాటున గాలికి వదేశారు. విలువైన మొక్కలు ఆ విధంగా అడ్డగోలుగా పారేయడంతో ఉపాధిలో ఎంతో ఖర్చుతో పెంచి పోశారు. దీంతో 50 మొక్కలన్నీ సుమారుగా చనిపోయాయి. అదే విధంగా కార్యాలయం ముందున్న మొక్కలన్నీ కూడా పశువుల పాలవుతున్నాయి. రక్షణ లేక పశువులకు ఆహారంగా మారుతున్నాయి. ఎంతో అందంగా పార్కింగ్ చేసి ఆహ్లాదకరంగా ఉంచుదామనుకున్న సమయంలో రక్షణ లేక ఆ విధంగా ఒక వైపు పశువులకు ఆహారం మరో వైపు రక్షణ లేకపోవడం అభాసుపాలవుతుంది. పట్టించుకునే వారు కరువయ్యారు.

## జూనియర్ లెక్చరర్‌గా ఎంపికైన కె. నిషిత

తల్లాడ, మార్చి 01, ప్రభాతవార్త



తెలంగాణ గురుకులాల లెక్చరర్ల ఫలితాల్లో కె. నిషిత జూనియర లెక్చరర్‌గా ఎంపికైంది. తల్లి కృష్ణ కుమారి నూతనకల్ ఆశా కార్యకర్తగా పనిచేస్తూ నిషితను చదువులో రాణించడం కోసం విశేషంగా కృషిచేసింది. ఫలితాల అనంతరం జూనియర్ లెక్చరర్‌గా ఎంపికకావడంతో మండల వైద్యాధికారి రత్న మనోహర్, సీహెచ్‌ఓ భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్యతో పాటు పలువురు సిబ్బంది కృష్ణకుమారి ఇంటికి వెళ్ళి అభినందనలు తెలిపారు.

## గురుకుల జూనియర్ లెక్చరర్‌గా ఎంపికైన రెడ్డిగూడెం వాసి

తల్లాడ, మార్చి 01, ప్రభాతవార్త



తెలంగాణ గురుకుల అధ్యాపక ఫలితాలలో మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంపల్లి గోపాలరావు మ్యాథ్స్ విభాగంలో లెక్చరర్ ఉద్యోగాన్ని సాధించారు. సంవత్సరం పాటు పట్టుదలతో చదివి పిజిటిలో కూడా 1:2 లో అర్హత సాధించి జూనియర్ లెక్చరర్ పోస్టుకు ఎంపికవడం పట్ల మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## బస్టాండ్ ఆవరణను శుభ్రం చేయించిన ఎంపిడిఓ



తల్లాడ, మార్చి 01, ప్రభాతవార్త

స్థానిక ఆర్టిసి బస్టాండ్ ఆవరణ అధ్వాన్నంగా ఉండటంతో తల్లాడ పంచాయితీ స్పెషలాఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి ట్రాక్టర్ ద్వారా ఆవరణను శుభ్రం చేయించారు. తలంతా బలగం ఉన్నా తలకు పోసే దిక్కు లేదన్న చందంగా ఆర్టిసికి నెలా నెలా లక్షాలాది రూపాయలు ఆదాయం వస్తుండగా స్పెషలాఫీసర్ పంచాయితీ ట్రాక్టర్ ద్వారా దగ్గరుండి చెత్తా చెదారం లేకుండా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా యజమానులను కూడా ఎప్పటికప్పుడు బస్టాండ్‌ను శుభ్రంగా ఉంచుకోవాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేశారు. ఏది ఏమైనా బస్టాండ్‌కు మహర్దశ రానుండా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ



*నేలకొండపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:*
ప్రపంచ పౌర దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం అజయ్‌తండా గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు అపరవేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ ప్రపంచ పౌర దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో అజయ్‌తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ కే.శ్రీదేవి, ఉపాధ్యాయులు భూక్య నాగేశ్వరరావు, విద్యావాలంటీర్‌లు సల్మా, అభిమాన సంఘం కమిటి సభ్యులు సిద్దెల గురునాథం, ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబూరావు, బొమ్మ సత్యనారాయణ, శంకర్‌నాయక్, వల్లంకొండ ప్రభుదాస్, జడ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ పార్టీల మహాసభలను విజయవంతం చేయండి




*నేలకొండపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:*
ఈ నెల 3వ తేదీన ఖమ్మం నగరంలో జరుగనున్న మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభ, బహిరంగసభను విజయవంతం చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా సీనియర్ నాయకుడు పగిడికత్తుల వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి చిర్రా బిక్షం, డివిజన్ నాయకులు పగిడికత్తుల రామదాసు, పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

*మధిరరూరల్, మార్చి 1, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని దెందుకూరు-ఇల్లెందులపాడు గ్రామాల మధ్య శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలలోకి వెళితే... మధిర నుంచి రమేష్ అనే యువకుడు ద్విచక్రవాహనంపై దెందుకూరు వైపు వెళ్తుండగా అదే సమయంలో దెందుకూరు నుంచి మధిరకు ద్విచక్రవాహనంపై ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం శివాపురంకు చెందిన దోసపాటి వినోద్, రమేష్‌లు వస్తుండగా మార్గమధ్యలోని గోంగూర రెస్టారెంట్ సమీపంలో ఈ రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వీరికి తీవ్రగాయాలు కాగా 108వాహనంలో మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మధిరకు చెందిన రమేష్‌ను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించగా శివాపురంకు చెందిన రమేష్, వినోద్‌లను విజయవాడ ఆసుపత్రికి తరలించారు.

## బ్యూటీషియన్ కోర్సుపై అవగాహన

*మధిరరూరల్, మార్చి 1, ప్రభాతవార్త:*
మధిరలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో బ్యూటీషియన్ కోర్సుపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ బ్యూటీషియన్ ఎం.మాధవి విద్యార్థులకు ఈ కోర్సుపై అవగాహన కల్పించడమేకాకుండా త్రెడ్డింగ్, ఫేషియల్ మసాజ్, హెయిర్‌కేర్ రొటీన్, టాన్ రిమూనింగ్, మేకప్ స్టెప్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్.శాస్త్రి, ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆరినడనేటర్ డాక్టర్ ఎస్.ఇందిర, అధ్యాపకులు జి.అరుణ, డాక్టర్ పి.సుజాత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## 3న జరిగే పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

*నేలకొండపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:*



ఈ నెల 3వ తేదీన జరుగనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్థానిక విలేకరులతో డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 2రూట్స్, 1మొబైల్ టీమ్ ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. పిహెచ్‌సి పరిధిలో అయిదేళ్ల లోపు పిల్లలు దాదాపు 1972 మందికి పోలీయో చుక్కలు వేయనున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే, సోమ,మంగళవారంలలో ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది వెళ్ళి మిగిలిన పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆయన చెప్పారు. వలస కార్మికులు పని చేస్తున్న ఇటుక బట్టీలు, రోడ్డు వర్కర్స్, సంచార జాతులకు సంబంధించిన పిల్లలకు మొబైల్ టీమ్ ద్వారా వైద్య సిబ్బంది వెళ్ళి పోలియో చుక్కలు వేస్తారని ఆయన చెప్పారు. పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పిల్లల తల్లిదండ్రులు వైద్య సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## సౌర విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



*నేలకొండపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:*
సౌర విద్యుత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా కార్యవర్గసభ్యుడు కోటి హనుమంతరావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి మండల బిజెపి కార్యాలయం నందు పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోటి హనుమంతరావు మాట్లాడుతూ కోటి కుటుంబాలకు సౌర విద్యుత్‌ను అందించేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. ప్రజల పై కరెంట్ భారం పడకుండా ఉండేందుకు సౌర విద్యుత్ వాడకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన చెప్పారు. సౌర విద్యుత్ వినియోగానికి, సుస్థిర ప్రగతిని సాధించడానికి సూర్య ఘర్-ముఫ్త్ బిజ్లీ యోజన పథకం అమలు చేయనుండటం అభినందనీయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, మండల బిజెపి నాయకులు ఇస్లావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటి సిఎం భట్టివిక్రమార్కకు సమస్యల విన్నపం



*నేలకొండపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:*
ముదిగొండ మండలం పర్యటనలో ఉన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను శుక్రవారం నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి కల్సి నేలకొండపల్లి మండలంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విన్నవించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## ధరణీ పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి -మండల తహసీల్దార్ టి.గౌరీశంకర్



*నేలకొండపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:*
ధరణీలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని నేలకొండపల్లి మండల తహసీల్దార్ టి.గౌరీశంకర్ వెల్లడించారు. ధరణీలో సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసిన నేపధ్యంలో శుక్రవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు మండల రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఏఇవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ టి.గౌరీశంకర్ మాట్లాడుతూ నేటి నుంచి 9వ తేదీ వరకు ధరణీ ధరఖాస్తుల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన చెప్పారు. పెండింగ్ ధరఖాస్తుల పరిశీలన కోసం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని ఆయన చెప్పారు. పెండింగ్ ధరఖాస్తుల ప్రింట్ అవుట్ తీసుకుని ధరఖాస్తుదారులకు ఇచ్చి పెండింగ్‌లో ఉండటానికి కారణమేమిటో తెలుసుకుని వాటి ఒరిజనల్ డాక్యుమెంట్స్‌తో సరిపోల్చి వాస్తవమేనని నిర్ధారించుకున్న తర్వాతనే వాటిని పరిష్కరించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో ఎం.ఎర్రయ్య, మండల వ్యవసాయశాఖ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, మండల తహసీల్ ఆఫీస్ సూపరింటెండెంట్ సయ్యద్ ఇమ్రాన్, ఆర్ఐలు ఏ.మధుసూదనరావు, మాధవి, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఏఇవోలు, రెవెన్యూ సిబ్బంది

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:*
రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి వెల్లడించారు. శుక్రవారం కోనాయిగూడెం గ్రామం నందు మండల పరిషత్ నిధులు రూ.2లక్షల 25వేలు వ్యయంతో చేపట్టనున్న సిసిరోడ్డు పనులకు ఆమె శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కన్నారెడ్డి, కొమ్మినేని విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

*మధిరరూరల్, మార్చి 1, ప్రభాతవార్త:*
మధిర పట్టణంలో వర్తకసంఘం కల్యాణమండపంలో శుక్రవారం జరిగిన ప్రముఖ వ్యాపారవేత్త తూములూరి ఉపేందర్‌రావు, కమలకుమారి కుమారుడు తనూష్‌కుమార్, సృజనాల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారా బాలరాజు, బాణావత్ వెంకటరమణనాయక్, షేక్.జహంగీర్, షేక్.బాజీ, బిట్రా ఉద్దండయ్య, మిరియాల కాశీవిశ్వేశ్వరరావు, బొల్లెద్దు రాజేంద్ర, బాలూనాయక్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రీ, బాహాటం వనజ, లక్ష్మీ స్వాతి, బాహాటం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాకు రూ.9.38కోట్ల ఎంపీ నిధులు

**- వందశాతం నిధులు సద్వినియోగం**

**- బిఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ**



**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, మార్చి1**

ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఎంపీ నిధుల నుంచి మొత్తం 218 పనులకు రూ.9కోట్ల 80లక్షలకు ప్రతిపాదనలు పంపగా ఇప్పటివరకు 201 పనులకుగాను రూ.9.కోట్ల 38లక్షలు మంజూరైనట్లు బిఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన పదవికాలంలో వందశాతం ఎంపీ నిధులను సద్వినియోగం చేసుకున్నామని పేర్కొన్నారు. మంజూరైన ఎంపీ నిధులను సిసిరోడ్లు, కల్వర్టులు,స్కూల్ హెల్త్ సెంటర్, అంగన్‌వాడి భవనాల కాంపౌండ్ గోడల నిర్మాణానికి,కరెంట్‌పోల్స్, కొత్తలైన్ ఏర్పాటుకు ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ మొత్తం నిధుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 19 పనుల కోసం రూ.79లక్షల 50వేలు, ఖమ్మంజిల్లాకు రూ.4కోట్ల 14లక్షల,60వేలు కేటాయించినట్లు నామ పేర్కొన్నారు.పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు,బడుగు,బలహీన వర్గాలు, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని, అన్ని వర్గాల వారికి ఎంపీ నిధులు కేటాయించినట్లు చెప్పారు. మధిరలో ఎస్సీ కమ్యూనిటీహాలు నిర్మాణానికి రూ.20లక్షలు, జిలుగుమాడు జడ్పీ స్కూల్ కాంపౌండ్‌వాల్‌కు, మాటురుపేటలో పిహెచ్‌సి, అంగన్‌వాడి సెంటర్‌లకు కాంపౌండ్ వాల్‌కు,అశ్వారావుపేటలో రైతుల కోసం కల్వర్టు నిర్మాణానికి నిధులు ఇచ్చామన్నారు. రఘునాథపాలెం మండలం జికె బంజర గ్రామ పంచాయితి భవనం, దుబ్బతండలో ఎంపిపిఎస్ స్కూల్ కాంపౌండ వాల్‌కు, చింతగుర్తి హెల్త్ సబ్‌సెంటర్‌కు నిధులు మంజూరు చేశామన్నారు. ఖమ్మంజిల్లా ఏరియాలో సిసి రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి రూ.28లక్షలు కేటాయించామన్నారు. తల్లాడ మండలం రామనుజవరంలో ఓపెన్ జిమ్, చిల్డన్ పార్క్‌కోసం రూ.10లక్షలు మంజూరు చేశామని నామ వివరించారు. సింగరేణి మండలం గాదెపాడు,రఘునాథపాలెంమండలం రేగల చెలక,బోనకల్ మండలం రావినూతల, ఎర్రుపాలెంమండలం నర్సింహాపురం గ్రామాల్లో కరెంట్‌పోల్స్, కొత్తలైన్ల ఏర్పాటుకోసం రూ.15లక్షలు మంజూరు చేసినట్లు నామ వెల్లడించారు. మధిర మండలం ఆత్కూరు, సిరిపురం, మాటూరుపేట, కూసుమంచి మండలం లోక్యతండా, కొత్తతండా, మురళి తండా,పోచారం, గంగబండతండా, లింగారం తండా, పెరికసింగారం మొదలైనవి.వైరా మండల పరిధిలోని గొల్లపూడి,పాలడుగు, దాచాపురం, ఖానాపురం,రెబ్బవరం, తాటిపూడి నేలకొండపల్లి మండలం చెర్వుమాదారం, కోరట్లగూడెం గ్రామాలకు ఎంపీ నిధులు మంజూరు చేశామన్నారు.అలాగే బోనకల్ మండలం ముష్టికుంట్ల, బ్రాహ్మణపల్లి, రావినూ తల, మోటమర్రి, ఆళ్లపాడు, చొప్పకట్లపాలెం, లక్ష్మీపురం, ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం, గంధసిరి, బాణాపురం, వేంసూరు మండలం కంద్రుగట్ల మల్లెల, కల్లూరు మండలం యజ నారాయణపురం, చింతకాని మండలం ప్రొద్దుటూరు, లచ్చగూడెం, బస్వాపురం, తిమ్మినేనిపాలెం, రఘునాథపాలెం మండలం జికె బంజర, రఘునాథపాలెం చింతగుర్తి రేగలచెలక, ఖమ్మం రూరల్ మండలం కొండాపురం, ముత్తగూడెం ఎంవీపాలెం, సింగరేణి మండలం దుబ్బతండ, గాదెపాడు, ఎర్రుపాలెం మండలం ఇనగాలి, నర్సింహాపురం, తల్లాడమండలం మల్లారం, నారాయణపురం, రామానుజపురం, రామానుజపురం ఖమ్మం కార్పొరేషన్‌లో 14,3,34,38 డివిజన్లకు తాజాగా ఎంపీ నిధులు కేటాయించినట్లు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈపనులకు త్వరలోనే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.



## జాతరలో మొక్కులు తీర్చుకున్న భక్తజనం

**-సమ్మక్క సారలమ్మల జాతరకు తరలి వచ్చిన భక్తజనసందోహం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**





గిరిజనుల ఇలవేల్పు దేవతలు అయిన శ్రీసమ్మక్క సారలమ్మల జాతరలో మారాయిగూడెం గ్రామా నికి భక్తులు పోటెత్తారు. రెండు సంవత్సరాలకు ఒక సారి వచ్చే అమ్మవారి జాతరలో భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న మారాయిగూడెం గ్రామంలో మినీ ఎ ే ం డా ం ం గా వి లం వ బ డ ం తం న్న శ్రీసమ్మక్కసారలమ్మల జాతరలో శుక్రవారం శంకుపండుగను నిర్వహించారు. గద్దెలపై ఉన్న సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకునేందుకు తమ మొక్కుబడులను చెల్లించుకునేందుకు అనేకమంది భక్తులు గద్దెల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత నెల 27వ తేదీ నుండి సమ్మక్క సారలమ్మల జాతర ప్రారంభం అయ్యింది. గిరిజన ఇలవేల్పు దేవతలుగా కొలుస్తున్న సమ్మక్క సారలమ్మల జాతరలో సమీప ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి అనేకమంది భక్తులు అమ్మవారి జాతరలో పాల్గొన్నారు. సమ్మక్క సారలమ్మ తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో అందుకు తగ్గట్టుగా ఆలయ నిర్వహక కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ త్రాగునీరు, శానిటేషన్ పనులను నిర్వహించారు. ఇదిలా ఉండగా శనివారం తల్లి దేవత తిరిగి గుట్టకు వెళ్ళడంతో జాతర ముగుస్తుందని జాతర నిర్వహకులు తెలిపారు. దేవరబాలలుగా సోడి శాంతమ్మ, అచ్చెమ్మలు వ్యవహరించారు.



## రేపు ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

**పాల్వంచ అర్బన్, మార్చి 1 - ప్రభాతవార్త:**

సీపీఐఎంఎల్ ప్రజాపంథా, సీపీఐ ఎంఎల్ రెవల్యూషనరీ ఇన్సీవేటీవ్, పీసీసీ సీపీఐ ఎంఎల్ అను మూడు విప్లవ పార్టీలు ఏకమై సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథాగా ఏర్పడిన సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 3,4,5 తేదీల్లో జరిగే బహిరంగ సభ, మహాసభలను జయప్రదం చేయాలని, పాల్వంచ బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్, దమ్మపేట సెంటర్, నటరాజ్ సెంటర్, శాస్త్రీ బొమ్మ సెంటర్, రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్ మీదుగా ఈ బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, పూనెం రమేష్, రాయబారపు వెంకటేశ్వర్లు, పగడిపల్లి సంజీవరావు, రాంశ్రీనివాస్, వగ్గెల పద్మ, తాటి రాము, ఎన్. ప్రసాద్, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

**- జీఎం పర్సనల్ బసవయ్య**

**కొత్తగూడెం, మార్చి 1 - ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోతనసవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిద్దామని జీఎం పర్సనల్ (వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ) బసవయ్య అన్నారు. కార్పోరేట్ ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో వివిధ డిపార్ట్‌మెంట్‌లోని మహిళా ఉద్యోగులకు, కేసీవోఏ క్లబ్‌లో సేవా సభ్యులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. మహిళా ఉద్యోగులతో, సింగరేణి సేవా సెక్రటరీలు, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 8వ తేదీన సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి వ్యాప్తంగా సంస్థ ఏర్పాట్లను ప్రణాళికలను సిద్ధం చేరస్తుందని అన్నారు. ఇందులో భాగంగా కార్పోరేట్



ఏరియా మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హెడ్డాఫీస్‌లో వివిధ క్రీడా పోటీలను నిర్వహించి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 11వ తేదీన సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జీఎం పర్సనల్ కవితా నాయుడు, ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, డీవైపీఎంలు శివకుమార్, జీకే కిరణ్‌కుమార్, మహిళా ఉద్యోగులు, వెల్ఫేర్ పీఏ వరప్రసాద్, సేవా సెక్రటరీ మునీల, సేవా కో ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్‌లు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పాయం పర్యటన

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి1 ః**

నేడు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పినపాక నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన గృహజ్యోతి పథకం ప్రారంభంతో పాటు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేయనున్నారు. తొలుత ఉదయం 9:30గంటలకు మణుగూరు మండలం కూనవరం గ్రామంలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించనున్నారు. ఉదయం 10:30గంటలకు మణుగూరు ప్రజాభవన్‌లో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నారు. అనంతరం పినపాక, అశ్వాపురం, మణుగూరు మండలాల్లో పర్యటించి పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి విస్తృత స్థాయిలో చర్యలు: సీపీ

**ఖమ్మం క్రైం, మార్చి 1, ప్రభాతవార్త:-**

నగర పాలక సంస్థ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాల్సిన అవసరముందని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. నగరంలో ట్రాఫిక్ పరిస్థితిపై పోలీస్ కమిషనర్ శుక్రవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ పరిస్థితులను వివరిస్తూ ట్రాఫిక్ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలీస్ కమిషనర్‌కి వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందుల పరిష్కారానిక, ట్రాపిక్ క్రమబద్ధీకరణకు చేపట్టాల్సిన చర్యలపై ట్రాఫిక్ అధికారులకు పోలీస్ కమీషనర్ దిశా నిర్దేశం చేశారు. దీర్ఘకాలిక చర్యలకు ఉప క్రమిస్తే, వాహనదారులకు కొంతమేర ఊరట కలుగుతుందని, ఆ దిశగా అధికారులు దృష్టిని కేంద్రికరించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్‌ను సమర్ధవంతంగా అమలు చేయటంతో పాటు వాహనదారులకు ఇబ్బందిగా మారిన పుట్‌పాత్‌ల ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో వచ్చిన వేర్వేరు ప్రతిపాదనలు వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు,సిఐ మోహన్‌బాబు, ఎస్సై రవి పాల్గొన్నారు.